Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు


Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 114 | గురువారం | ఆగస్టు 6, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 114 | Thursday | 6 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా

# వీఈఆర్ అభివృద్ధి

### వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు

- విశాఖ ఎకనామిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్
- ఈస్ట్-వెస్ట్ కనెక్టివిటీపై దృష్టి సారించడం ద్వారా విశాఖ ప్రాంత అభివృద్ధి
- విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందిం చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్-వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు..జరీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు వివరించారు.**

ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని..దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని...బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు.

**సీఆర్ జెడ్ నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్ట్ :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..” వీఈఆర్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలి. శ్రీకాకుళం జిల్లాలోని మూల పేట పోర్టు మొదలుకుని... రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్ట్ వరకూ ప్రతి ప్రాంతం.. ప్రతి టూరిజం స్పాట్, ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసేలా... పెట్టుబడులు వచ్చేలా చేయడంతోపాటు... అవసరమైన మేరకు ఎక్స్

2లో..



రైతుల ఆత్మహత్యలు


# ప్రభుత్వానికి పట్టవా ?

### వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- రోడ్డున పడుతున్న పొగాకు రైతన్నలు
- చంద్రబాబు పాలనలో గిట్టుబాటు ధర కానరాదు
- వెన్నుపోటు పార్టీతో ప్రజలు నష్టాలపాలు
- రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టవా..?
- నష్టాల ఊబిలో పొగాకు రైతులు
- ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ సీఎం జగన్

**ప్రజాభూమి ప్రతినిధి, దేవరపల్లి :** చంద్రబాబు రెండేళ్ల పాలనలో రైతన్నలు ముఖ్యంగా పొగాకు రైతన్నలు రోడ్డున పడ్డారని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. బుధ వారం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి పొగాకు బోర్డు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. తొలుత తాడేపల్లి నుండి హెలీకాప్టర్‌లో దేవరపల్లికి చేరుకున్న ఆయనకు వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున ఎదురొచ్చి ఘనంగా స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుండి దేవరపల్లి పొగాకు బోర్డు కేంద్రం వరకు భారీ కాన్వాయ్‌తో ర్యాలీ సాగింది.

2 పేజీలో..



# ఎపిలో వానలు ..!

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు, వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది.. అమరావతి వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం ... ఆగ్నేయ బంగాళాఖాత ప్రాంతములో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 నుండి 4.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించింది. దక్షిణ అంతర్గత కర్నాటక, దాని పరిసర ప్రాంతాలపై ఉన్న నిన్నటి ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి కొనసాగుతున్నది.

వివరాలు 2 లో

ఆంధ్రప్రదేశ్ - యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయంటే..ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాంలలో..బుధవారం, గురువారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## అక్టోబర్‌లో నోటిఫికేషన్..

# డిసెంబర్‌లో పరీక్షలు

- డీఎస్సీపై నారా లోకేశ్
- నేటి నుంచి ఏపీ టెట్ ప్రారంభం
- అభ్యర్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు
- ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచన
- టెట్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్
- డిసెంబర్‌లో డీఎస్సీ పరీక్షలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ‘ఉపాధ్యాయ అర్హత పరీక్ష’ (టెట్) నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

2 లో

ఇంటింటికీ తెలుగుదేశం

## కార్యక్రమం 10వ రోజూ

# విజయవంతం

- 10 రోజుల్లో 26.98 లక్షల ఇళ్లను సందర్శించి 2 ఏళ్ల పాలనా విజయాలను ప్రజలకు వివరించిన టీడీపీ శ్రేణులు
- ఇంటింటి సందర్శనలు 26.98 లక్షలు దాటడంపై హర్షం వ్యక్తం చేసిన అధినేత చంద్రబాబు
- ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలని పిలుపు



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను

2 లో

హోంమంత్రి అమిత్‌షా

# ప్రకటన చేయాలి

### పార్లమెంటులో ప్రతిపక్షల డిమాండ్




**న్యూఢిల్లీ :** విద్యార్థులపై పోలీసులసు దాడిపై హోంమంత్రి అమిత్‌షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షలు బుధవారం పార్లమెంటులో నిరసన చేపట్టాయి. అలాగే అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై చర్చ, జమ్ముకాశ్మీర్‌కి రాష్ట్ర హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సహా ప్రతిపక్ష ఎంపీలు ప్లకార్డులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంటులోని ప్రేరణా స్థల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి మకర ద్వారం వరకు పాదయాత్ర చేపట్టారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీకి చెందిన డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టీఎంసీకి చెందిన సాగరిక ఘోష్, మహువా మోయిత్రా, ఎన్‌సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సూలే, జేఎంఎంకు చెందిన మహువా మాజీ, ఆర్ఎస్పీకి చెందిన ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

2 పేజీలో..

జగన్ పర్యటనలో భద్రతాలోపం వెనుక

# పెద్ద కుట్ర ఉంది

- గుడివాడ అమర్నాథ్
- తూర్పుగోదావరి జిల్లాలో జగన్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై గుడివాడ ఆగ్రహం
- హెలిప్యాడ్ వద్దకు భారీగా జనం చేరుకున్నప్పటికీ పోలీసులు అదుపు చేయలేదని ఆరోపణ
- డీజీపీకి నాలుగు సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని వ్యాఖ్య



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : **తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా కల్పించిన భద్రతా ఏర్పాట్లపై ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.**

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పోలీసు యంత్రాంగం వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ‘జడ్ ప్లస్’ కేటగిరి భద్రత కల్పించాల్సిన మాజీ సీఎం హెలిప్యాడ్ వద్దకు భారీగా జనం

2 పేజీలో..



## 87కు చేరిన

# మృతుల సంఖ్య

- అస్సాంలో వరదల తీవ్రత
- లక్షలాది మంది ప్రభావితం

గౌహతి: అస్సాంలో భారీ వర్షాలు, వరదల కారణంగా పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉంది. రాష్ట్రంలో వరదలతో మృతుల సంఖ్య 87కు చేరగా, లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - మిగతా 2లో..

# అమరావతే ఏపీ ఆత్మగౌరవం..

### జగన్ పాలనపై విరుచుకుపడ్డ హోంమంత్రి అనిత

- అమరావతి పనులను పరిశీలించిన అనిత, కొండపల్లి శ్రీనివాస్
- మూడు రాజధానుల పేరుతో ప్రజలను జగన్ మోసగించారన్న అనిత
- అమరావతి పనులను ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అమరావతి వేదికగా జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల ఆత్మగౌరవం అమరావతిలోనే ప్రతిబింబిస్తున్నా యని మంత్రులు స్పష్టం చేశారు. ఈరోజు రాజధాని పనుల పురోగతిని దగ్గరుండి పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో జగన్ మూడు రాజధానుల పేరుతో సమయాన్ని వృథా చేస్తూ ప్రజలను మోసగించారని అనిత తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం రూపుదిద్దుకుంటున్న అద్భుతమైన నిర్మాణాలను ప్రజాప్రతినిధులతో పాటు సామాన్య ప్రజలంతా వచ్చి చూడాలని పిలుపునిచ్చారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

2 పేజీలో..



ప్రజాభూమి
గురువారం, ఆగస్టు 6, 2026


# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా వీఈఆర్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

పీరియన్స్ జోన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వివిధ ప్రాజెక్టులను అనుసంధానిస్తూ వీఈఆర్ ప్రగతి సాగేలా చూడాలి. వీఈఆర్ ప్రాజెక్టులో వైజాగ్ బే సిటీది కీలకపాత్ర. ఈ ప్రాజెక్ట్ ద్వారా రీజియన్ పరిధిలో పెద్ద ఎత్తున పట్టణాభివృద్ధి పనులు జరగాలి. ఇందుకు వివిధ పథకాల నిధులను కన్వెర్జెన్స్ చేసి ఈ ప్రాజెక్టు కోసం వినియోగించాలి. అలాగే కేంద్ర నిధులను మరింతగా రాబట్టే అంశంపై దృష్టి సారించాలి. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి.. ప్రాజెక్టులను రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్ షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడంతోపాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. జ్ఞ నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్టును పూర్తి చేద్దాం. జరుగుతున్న అభివృద్ధి.. చేపడుతున్న ప్రాజెక్టులు.. వీటి



వల్ల కలిగే ప్రయోజనాలు.. ఉద్యోగ-ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చెప్పాలి. వీఈఎర్ అభివృద్ధి ప్రణాళికల్లో విద్యా సంస్థలను... యూనివర్శిటీలను కలుపుకుని వెళ్లాలి. ముఖ్యంగా ఆంధ్రా యూనివర్శిటీ సేవలను వినియోగించుకోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**బేసిటీకోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ కమిటీ..** "బేసిటీ ప్రాజెక్ట్ అమలు కోసం ఎగ్జిక్యూటివ్ కమిటీని ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాజెక్టులను అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి. జీసీసీ, ఫిన్ టెక్, లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ రంగాలపై దృష్టి సారించాలి. ఈస్ట్ టూ వెస్ట్ కనెక్టివిటీపై ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుల రూపకల్పన.. పెట్టుబడుల సాధన జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేయండి. రోడ్-రైల్ ఇంటిగ్రేషన్ జరగాలి. కాకినాడ, విశాఖలతో పశ్చిమ భారత్ లోని వివిధ ప్రాంతాలు అనుసంధానం కావాలి. ముఖ్యంగా 4 ఎయిర్ పోర్టులు, 3 పోర్టులు లింక్ చేస్తే అభివృద్ధి వేగంగా జరగడం తోపాటు... పెట్టుబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. విశాఖలో జంతు ప్రదర్శన శాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలి. అంతర్జాతీయ నగరంగా విశాఖ ఎదుగుతోంది. ఇలాంటి ప్రాంతంలో ఉన్న జంతు ప్రదర్శన శాల మంచి పర్యాటక ప్రాజెక్టు అవుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక, విద్య, వైద్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సంపాదకీయం

### ఉదయనిధి బరితెగింపు విమర్శలు !

అధికారంలో ఉంటే పెసరం మాటలు.. రెచ్చగొట్టే ప్రసంగాలు..సనాతన ధర్మంపై అవాకులు చెవాకులు పేలడం వంటివన్నీ చూశాం. డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ నేపథ్యం ఇది. ఏదిపడితే అది మాట్లాడిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. డిప్యూటి సిఎంగా అధికారం వెలగబెడుతూనే సనాతన ధర్మంపై నోరు పారేసుకున్నాడు. ఇలాంటి వారికి నటుడు ప్రకాశ్ రాజ్ లాంటి వారు చెంచాలుగా ఉన్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తమిళనాట రచ్చరేపాయి. త్రిషా కృష్ణన్‌పై చేసిన వ్యాఖ్యలకు అరెస్టయి, కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. అయినా తన పెడసరం మాటలాను తగ్గించుకుంటా నని అనడం లేదు. డిప్యూటి సిఎంగా పనిచేసిన వ్యక్తి కొంత సంయమనంగా ఉండాలి. అంత మాత్రాన నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తానంటే కుదరదు. తాత కరుణానిధి, తండ్రి స్టాలిన్ సంపాదించిన పొలిటికల్ క్రెడిబిలిటీని వివాదాస్పద వ్యాఖ్యలతో మంటకలిపేయడం లక్ష్యంగా ఉదయనిధి రాజకీయాలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయ చరిత్రలో నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం ఆందోళన కలిగించే విషయం. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన ఇమేజ్‌ను దిగజార్చే అవకాశాలున్నాయి. శశికళ నుంచి నేటి త్రిష కామెంట్స్ వరకు ఆయన వ్యవహార శైలి రాజకీయాల్లో నైతికతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. నిరసనల్లో పొలిటికల్ పాయింట్లు మాట్లాడకుండా వ్యక్తిగత దాడులకు దిగడం సరైన పద్ధతి కాదన్నది అందరూ ముక్త కంఠంతో విమర్శించారు. ఈ తరహా వివాదాస్పద వ్యాఖ్యలు రాబోయే రోజుల్లో డీఎంకే పార్టీకి ఎలాంటి రాజకీయ మూల్యాన్ని చెల్లించేలా చేస్తాయో వేచి చూడాలి. అయితే రాజకీయాల్లో విమర్శలు సహజమే.. కానీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మహిళలపై నోరు పారేసుకోవడం ఉదయ్ నిధి స్టాలిన్ వంటి నేతలకు మాత్రమే సాధ్యమని రుజువు చేసుకున్నారు. నటి త్రిషపై ఆయన చేసిన వ్యాఖ్యలతో తమిళనాడు ఒక్కసారిగా భగ్గుమంది.. అయితే ఇలాంటి మాటలు మాట్లాడటం ఆయనకు కొత్తేమీ కాదు. సనాతన ధర్మంపై ఆ మధ్య నోరు పారేసుకున్న ఉదయనిధి స్టాలిన్, గతంలోనూ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడేవారు. తంజావూరులో కావేరి నీటి పంపకాల అంశంపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వ తీరును, ముఖ్యమంత్రి విజయ్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం మానేసి డీఎంకేపై రాజకీయ కక్షసాధింపులకు విజయ్ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఉదయనిధి ప్రసంగిస్తున్న సమయంలో డీఎంకే కార్యకర్తలు నటి త్రిష పేరును నినాదాలుగా చేయడం ప్రారంభించారు. దానికి స్పందించిన ఉదయనిధి మన ప్రాంతానికి నీళ్లు రాకపోయినా పర్లేదు అక్కడ నీళ్లు చేరాలనేది ఆయన ఆలోచన అని డబుల్ మీనింగ్ వచ్చేలా మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సహా పలువురు రాజకీయ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నీచమైన మాటలతో మహిళలను కించపరిచా రని విమర్శిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ మహిళలను ప్రత్యర్థుల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందు నుంచి కూడా వరుస వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి పళనిస్వామిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శశికళ కాళ్లను పట్టుకోవడానికి పళనిస్వామి శవంలా పాకారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగం వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్నాడిఎంకె నాయకులు అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆయనపై డిఫమేషన్ కేసు కూడా నమోదు చేశారు. మహిళా నాయకులను, రాజకీయ ప్రత్యర్థులను దిగజార్చేలా మాట్లాడటం ఆయన శైలిగా మారిందనే విమర్శలు వచ్చాయి. విజయ్ నేతృత్వంలోని టీవీకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయనిధి తన వ్యాఖ్యల జోరు తగ్గించలేదు. దీనికితోడు అధికారం కోల్పోవడంతో తట్టుకోలేక పోతున్నాడు. మీడియా సమావేశంలో,తన ఎక్స్ ఖాతా పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రి విజయ్‌ను సూటిగా లక్ష్యంగా చేసుకున్నారు. అసెంబ్లీ గౌరవానికి భంగం కలిగించేలా కుట్టి స్టోరీ చెప్పడం తగదని వ్యాఖ్యానించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ తమిళనాడు అంతటికీ తెలుసంటూ వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారు. విజయ్, ఆయన భార్య సంగీత మధ్య ఉన్న వివాదాలను ఈ రకంగా ప్రస్తావించడంపై టీవీకే శ్రేణులు భగ్గుమన్నాయి. మరో సందర్భంలో మాట్లాడిన ఉదయ్ నిధి త్వరలోనే టీవీకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో ఐటమ్ పాటలకు డాన్సులు చేస్తారని ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలు శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డిఎంకె అధినేత స్టాలిన్ తన కుమారుడిని కంట్రోల్ చేసుకోవాల్సిందే. లేకుంటే ఈ విపరీతాలు ఎంతకైనా దారితీస్తాయి. విమర్శలకు అలవాటు పడ్డ ఉదయనిధి ఇకముందు వివాదాలు సృష్టించేలా మాట్లాడకుండా ఉండలేడు. అందువల్ల డిఎంకె అధినేత స్టాలిన్‌ను అదుపులో పెట్టుకోకుంటే మూల్యం చెల్లించడం ఖాయం.

## రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వానికి పట్టవా ?

ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సుమారు రెండు గంటల పాటు ఈ ర్యాలీ సాగింది. అనంతరం పొగాకు బోర్డు కేంద్రంలో ఆయన పొగాకు రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గిట్టుబాటు ధర రావడం లేదని పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో రైతులు.. ముఖ్యంగా పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. వైసిపి పాలనలో కేజీ రూ.365 వరకు ధర పలికిందని, నేటి కూటమి పాలనలో రూ.260కు మించడం లేదని తెలిపారు. వైసిపి పాలనలో లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణం ఇచ్చారని, కానీ కూటమి ప్రభుత్వంలో తీసుకున్న రుణంపై వడ్డీని వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు రైతు ఎన్నో కష్టనష్టాలను చవిచూస్తున్నా కూటమి ప్రభుత్వానికి చెందిన ఒక ఎమ్మెల్యే గానీ, ఎంపీ గానీ రైతుల మొరను ఆలకించేందుకు రాలేదని తెలిపారు. ప్రస్తుతం పొగాకు రైతుల పరిస్థితి ఆత్మహ్యలు చేసుకునే పరిస్థితిలోకి నెట్టబడుతున్నారని అన్నారు. కేజీ పొగాకుకు రూ.70లు నష్టపోతున్నారని, పొగాకును కొనేదానికంటే రిజక్ట్ చేసేదే అధిక శాతం ఉంటుందని, గత వైసిపి ప్రభుత్వంలో లో గ్రేడ్ పొగాకును సైతం కొనుగోలు చేశారని కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా పోవడంతో పొగాకు రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయనకు వివరించారు. ఎకరానికి రూ.3లక్షలు పెట్టుబడి పెట్టామని, గిట్టుబాటు ధర లేకపోవడంతో కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని పలువురు రైతులు కన్నీరు పెట్టుకున్నారు. రైతుల సమస్యలను, ఇబ్బందులను, నష్టాన్ని తెలుసుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రెండేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరగరాని నష్టం జరుగుతూనే ఉందని అన్నారు. ప్రభుత్వాన్ని సమస్యలపై ప్రశ్నిస్తుంటే అక్రమంగా అరెస్టులు చేసి జైళ్లపాలు చేస్తున్నారని మండిపడ్డారు. వెన్నుపోటు పార్టీ వల్ల ప్రజలకు మేలు కంటే కీడే అధికంగా జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో



రైతులు రోడ్డున పడుతున్నా, రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని దుయ్యబట్టారు. బాధిత రైతులను కనీసం పరామర్శించే పరిస్థితి కూడా నేటి కూటమి ప్రభుత్వ పాలకులకు లేకుండా పోయిందన్నారు. రైతులు పండించిన పొగాకులో కనీసం 21శాతాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో విధ్వంసం కనిపిస్తోందని మండిపడ్డారు. వైసిపి పాలనలో పొగాకు కేజీ రూ.289కి విక్రయాలు జరిగితే ప్రస్తుత కూటమి పాలనలో రూ.236 మాత్రమే ఇస్తున్నారన్నారు. తమ పాలనలో రూ. లక్ష వరకు పొగాకు రైతుకు సున్నా వడ్డీ రాయితీని కల్పిస్తే చంద్రబాబు ఆ సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేసారని అన్నారు. రైతు భరోసా సాయంలోనూ కోతలు విధించారని అన్నారు. చంద్రబాబు పాలన రైతులకు హానికరంగా మారిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం దళారులతో రాజీపడటంతో దళారులు సిండికేటుగా మారి రైతులను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పర్యటనలో భద్రతాలోపం వెనుక పెద్ద కుట్ర ఉంది

చేరుకున్నప్పటికీ, వారిని అదుపు చేయడానికి కనీస భద్రతా సిబ్బంది లేకపోవడం కచ్చితంగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు రాష్ట్ర డీజీపీకి తాను ఏకంగా నాలుగు సార్లు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదని అమర్‌నాథ్ వెల్లడించారు. క్రితం రోజు సాయంత్రం వరకు ఉన్న పోలీసు బందోబస్తు ఉదయానికల్లా మాయమవడం వెనుక పెద్ద కుట్ర ఉందేమోనన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే ఆ నెపాన్ని జగన్‌పైనే తోసేసేందుకు యత్నిస్తున్నారని, చివరికి తమ పార్టీ యువ కార్యకర్తలే స్వయంగా భద్రతగా నిలబడి పర్యటనను సురక్షితంగా పూర్తి చేశారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాలని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించాలనుకుంటే పోలీసు యూనిఫాం తీసేసి 'ఎల్లో డ్రెస్' వేసుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## అక్టోబర్‌లో నోటిఫికేషన్.. డిసెంబర్‌లో పరీక్షలు

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న టెట్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీ ప్రకారమే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ మేరకు తదుపరి డీఎస్సీ ప్రక్రియను కూడా పూర్తి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. అక్టోబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 10వ రోజూ విజయవంతం

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం -2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 10వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకె ళ్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 10వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 3.35 లక్షల ఇళ్లను సందర్శించగా గత 10 రోజుల్లో మొత్తంగా 26.98 లక్షల ఇళ్లను సందర్శించి, కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను టీడీపీ శ్రేణులు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేశారు.

**ఇంటిటికీ టీడీపీపై అధినేత సమీక్ష :** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంపై పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. కేవలం 10 రోజుల్లోనే ఇంటింటి సందర్శనలు 26.98 లక్షల మార్క్ దాటడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ పార్టీ అధ్యక్షులు, పరిశీలకులు, కార్యకర్తలు ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా కొనసాగించాలని అధినేత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర పునర్నిర్మాణానికి తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ చేరేలా వివరించాలని ఆయన సూచించారు.

## ఎపిలో వానలు ..!

బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. శుక్రవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.

## 'హోంమంత్రి ప్రకటన చేయాలి'

'ఛందా చోర్, గడ్డి చోర్', 'అమిత్ షా జవాబ్ దో', 'ఛందా చోర్ కహ మిలేంగే, బీజేపీ కే దఫ్తర్ మే' అంటూ ఎంపిలు నినాదాలు చేశారు.ఉన్నత పదవుల్లో ఉన్నవారికి ప్రజల పట్ల బాధ్యత ఉంటుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఇది నియంతృత్వం కాదని, 'రాజ దర్బార్' కాదని అన్నారు. కేంద్రం ఆదేశాలతోనే విద్యార్థులపై పెల్లెట్ గన్, టియర్ గ్యాస్ ప్రయోగించారని, లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. ఆదేశాలు ఇచ్చిన వారు బాధ్యత తీసుకోవాలని ప్రియాంక గాంధీ అన్నారు. హోంమంత్రి అమిత్‌షా సభకు ఎందుకు రావడం లేదని రాజ్యసభ ప్రతిపక్ష? నేత మల్లికార్జున్ ఖర్గే కేంద్రాన్ని ప్రశ్నించారు. ఖర్గే సైతం నిరసనలో పాల్గొన్నారు. కేంద్రం పార్లమెంటును అగౌరవపరుస్తోందని, ఇన్ని రోజులైనా వారు సభకు రాలేదని అన్నారు. సభకు వచ్చి ప్రకటన చేయడంలో ఉన్న సమస్య ఏమిటి అని కేంద్రాన్ని నిలదీశారు. వారు చెవిటివారా, లేదా మూగవారా అని ఎద్దేవా చేశారు. గత




నెలలో పేపర్ లీక్‌పై జరిగిన నిరసనల సమయంలో విద్యార్థులపై పోలీసులు పాల్పడిన దురాగతాలపై ఉభయ సభల్లో అమిత్‌షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష?లు నిరసన చేపడుతున్న సంగతి తెలిసిందే. అయోధ్య రామ మందిరంలో విరాళాల 'దుర్వినియోగం', జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలన్న డిమాండ్‌ను పలువురు ఎంపిలు లేవనెత్తారు. రాష్ట్ర హోదాపై జమ్ముకాశ్మీర్ సహ పలువురు ఎంపిలు ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్రం 2019 ఆగస్టు 5న జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370 రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్, లడఖ్ అనే రెండు వేర్వేరు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం విభజించి నేటితో ఏడేళ్లు పూర్తయింది.

## సీమ తాగునీటి అవసరాలకు శ్రీశైలం నీరు

### 2027 జూన్ వరకు భద్రపరచుకోవాల్సిందే నీటిని విడుదల చేసినట్లు వెల్లడించిన మంత్రి నిమ్మల

అమరావతి,: రాయలసీమ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను తాగునీటి కోసం భద్రపరచుకోవాలని అన్నారు. నేటికి శ్రీశైలం వద్ద ఉన్న 119 టీఎంసీలకు తోడు, రాబోయే 10 రోజులలో మరొక 100



టీఎంసీల వరకు ఇన్ ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్నామన్నారు. కృష్ణా జలాల్లో ఏపీ 63 శాతం వాటాను ప్రథమంగా తాగునీటికే ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నీటిని ఎల్‌నినో దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యంగా తాగునీటికి విడుదల చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి అవసరాల కోసం 13 టీఎంసీలు అవసరమని మంత్రి వెల్లడించారు. పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి కోసం10 టీఎంసీలను రేపటి నుంచి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, తెలుగుగంగ ద్వారా చెన్నై తాగునీటికై 10 టీఎంసీల నీరు విడుదల చేయాల్సి ఉందన్నారు. నాగార్జున సాగర్, రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ పరిధి తాగునీటికి 32 టీఎంసీలు అవసరమన్నారు. వారం, వారం సమీక్ష చేసుకుని ఎల్‌నినో విపత్తును ఎదుర్కొనే విధంగా వర్షాలు, వరదల ఆధారంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నీటి భద్రతకు చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.



## అమరావతే ఏపీ ఆత్మగౌరవం..

కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజధాని నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతుల త్యాగాలు మరవలేనివని గుర్తుచేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో 'వాక్ టూ వర్క్' అనే వినూత్న కాన్సెప్ట్‌తో సెక్రటేరియట్, హెచ్ఓడీ భవనాలను నిర్మిస్తున్నారని, నివాస సముదాయాల నుంచి నడుచుకుంటూ వెళ్లి పనిచేసుకునేలా ఆధునిక వసతులతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు.

## 87కు చేరిన మృతుల సంఖ్య

అధికారుల సమాచారం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 1.3 లక్షల మందికి పైగా ప్రజలు వరదల ప్రభావానికి గురయ్యారు. శివసాగర్, చరాయిడియో, గోలాఘాట్, జోర్హాట్, నాగావ్, బిశ్వనాథ్, కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లాల్లోని 551 గ్రామాలు ఇంకా నీట మునిగిన పరిస్థితిలో ఉన్నాయి. అత్యధిక ప్రభావం చరాయిడియో జిల్లాలో నమోదైంది. ఈ జిల్లాలోనే 1,37,561 మంది వరదల కారణంగా ప్రభావితమైనట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో సహాయక, పునరావాస చర్యలను అధికారులు మరింత వేగవంతం చేశారు. ఇదిలా ఉండగా, భారీ వర్షాల ప్రభావంతో జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరి జిల్లా, ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాల్లో కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన ఎస్టీలకు పూర్తి సహాయం అందించాలి

## కలెక్టర్ డి కె బాలాజీ ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు తాసిల్దార్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఇటీవల కాలంలో నాగాలంక మండలం ఈల చెట్లు దిబ్బ నుంచి వచ్చిన ఎస్టీలకు పూర్తి వసతులు కల్పించాలని కలెక్టర్ డి కె బాలాజీ నిర్ణయించారు. ఈ వసతులు చేయాలంటే వారికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్ అవసరమని వారికి తెలియ పరిచి లేని వారిని గుర్తించి వారికి ఆధార్ కార్డు ఇప్పించి తద్వారా వారికి సహాయం చేయాలని ఈరోజు కోడూరు మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసి ఉన్నారు .వారికి ఆధార్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంట్లు లేని వారికి బ్యాంక్ అకౌంట్లు ఏర్పాటు చేయుటకు సిద్ధపరిచారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం అయినది.

# సినిమా పైరసీపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం

**4,996 టెలిగ్రామ్ ఛానళ్లు, 7,393 పైరేటెడ్ లింక్‌లు బ్లాక్**
**లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు కేంద్రం సమాధానం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ఆన్‌లైన్ సినిమా పైరసీ, టెలిగ్రామ్ వేదికగా సాగుతున్న అక్రమ కంటెంట్ ప్రసారాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు వేగవంతం చేసింది. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల శౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.టెలిగ్రామ్‌లో పైరేటెడ్ సినిమాలు, ఓటీటీ షోలతో పాటు పిల్లలపై లైంగిక దుర్వి నియోగ కంటెంట్, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, సైబర్ మోసాల నివార ణకు తీసుకుం టున్న చర్యలను ఎంపీ బాలశౌరి లేవనెత్తగా.. పైరసీ అరికట్టేందుకు చట్టపరమైన, సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు మంత్రి వెల్లడించారు.
కేంద్రం తీసుకు న్న కీలక చర్యలు:ప్రత్యేక చట్టం: 2023 సినిమాటోగ్రాఫ్ (సవరణ) చట్టం ద్వారా సినిమాల అనధికారిక రికార్డింగ్, డిజిటల్ ప్రసారాలను తీవ్ర నేరంగా పరిగణిస్తూ ప్రత్యేక నిబంధనలు అమల్లోకి తెచ్చారు.కఠిన ఐటీ నిబంధనలు: ఐటీ చట్టం–2000, ఐటీ నిబంధ నలు–2021 ప్రకారం చట్టవిరుద్ధ కంటెంట్‌ను తక్షణమే తొల గించాలని ఇంటర్నెట్, సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ చేసే అధికారాన్ని ప్రభుత్వం పొందింది.
ప్రత్యేక వ్యవస్థ: కాపీరైట్ హోల్డర్ల నుంచి ఫిర్యాదు రాగానే వేగంగా స్పందించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.
ఇప్పటివరకు సాధించిన ఫలితాలు: తొలగించిన యూఆర్ఎల్‌లు (URLs): 7,393బ్లాక్ చేసిన టెలిగ్రామ్ ఛానళ్లు: 4,996మూసివేసిన పైరసీ వెబ్‌సైట్లు: 1,263సినిమా పరిశ్రమ ఆర్థిక ప్రయోజ నాలను, కాపీరైట్ హక్కులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం డిజిటల్ పైరసీ దారులపై మున్ముందు కూడా ఇలాంటి కఠిన చర్యలు కొనసాగిస్తుందని సమాధానంలో స్పష్టం చేశారు.



# దేశం కోసమే మధ్యవర్తిత్వం 'మీడియేషన్ ఫర్ నేషన్ 3.0' ర్యాలీని ప్రారంభించిన జిల్లా జడ్జి జి. గోపి



**కేసుల రాజీతో సమయం, డబ్బు ఆదా.. ఉభయ వర్గాలకూ శ్రేయస్కరం**
**మచిలీపట్నంలో ఘనంగా న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది మానవహారం**
**జిల్లా కోర్టు ప్రాంగణంలో 'మీడియేషన్ అవేర్నెస్ సెంటర్' ప్రారంభం**
**విశ్వసనీయ పరిష్కారం: మీడియేషన్ ద్వారా రాజీపడితే ఇరుపక్షాలూ గెలిచినట్లే; భవిష్యత్తు వివాదాలకు తావుండదు.**
**శిక్షణ పొందిన బృందం: కృష్ణా జిల్లాలో 99 మంది ప్రత్యేక శిక్షణ పొందిన మీడియేటర్ల ద్వారా వందలాది కేసుల పరిష్కారం.**
**నిరంతర ఉచిత సేవలు: మచిలీపట్నం న్యాయ సేవా సదన్ లో మీడియేషన్ కేంద్రం ద్వారా ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయి.**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యూఢిల్లీ), రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ (అమరావతి) పిలుపు మేరకు "మీడియేషన్ ఫర్ నేషన్ 3.0" నినాదంతో బుధవారం మచిలీపట్నంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కృష్ణా జిల్లా ప్రధాన జడ్జి గుట్టల గోపి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి సాయిబాబా సెంటర్ వరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్లకార్డులు చేతబూని ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం సాయిబాబా గుడి వద్ద భారీ మానవహారాన్ని నిర్మించి మీడియేషన్ ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు.
రాజీమార్గమే రాజమార్గం: జిల్లా జడ్జి జి. గోపి
ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జడ్జి జి. గోపి మాట్లాడుతూ, దేశంలో పేరుకుపోతున్న కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ అత్యుత్తమ మార్గమని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే రెండుసార్లు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది కేసులు సునాయాసంగా పరిష్కారమయ్యాయని గుర్తుచేశారు. కోర్టు మెట్లు ఎక్కి ఏళ్ల తరబడి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా, రాజీపడదగ్గ కేసులను మీడియేషన్ సెంటర్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. "రాజీమార్గమే రాజమార్గం" అనే నినాదంతో న్యాయవ్యవస్థ ప్రజలకు మరింత చేరువవుతోందని ఆయన స్పష్టం చేశారు.ర్యాలీ అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మీడియేషన్ అవేర్నెస్ సెంటర్" ను జిల్లా జడ్జి గోపి ప్రారంభించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో




అదనపు జిల్లా జడ్జిలు జి. వెంకటేశ్వర్లు, సిహెచ్. దుర్గా పూర్ణిమ, టి. రాజా వెంకట్రాది, అదనపు సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్. యుగంధర్, జూనియర్ సివిల్ జడ్జీలు ఎండి రహంతుల్లా, పి. సాయి సుధా, జె.బి.టి.ఎస్. దేవి, కృష్ణా జిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఓ.వి. నాగేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. వరలక్ష్మి పాల్గొన్నారు.అలాగే మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు, మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, మాజీ ప్రభుత్వ న్యాయవాది అజామాతునిస్స బేగం, న్యాయవాదులు ముసలయ్య, జి. రమాదేవి, జి. శ్రీనివాస్, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, మద్దాల సువర్ణ రాజు, పద్మావతి, గంజి నాగేంద్రం, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు మరియు పోలీస్ సిబ్బంది విశేష సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం : విక్కుర్తి

ప్రజాభూమి ప్రతినిధి / అవనిగడ్డ
అవనిగడ్డ నియోజకవర్గ ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. అవనిగడ్డలోని ఒకటవ వార్డులో గల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాస్ తో పాటు పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులు అతిథులుగా పాల్గొన్నారు.
కార్యక్రమంలో భాగంగా తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రతిమకు పూలమాలలతో నివాళులు అర్పించారు.
గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉద్దేశించి విక్కుర్తి శ్రీనివాస్ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకమీదట ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాలలోని కార్యకర్తలు తనను నేరుగా కలిసి తమ సమస్యలను వివరించవచ్చునన్నారు. వర్గ విభేదాలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోని ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. పార్టీకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై ఇకమీదట కఠిన చర్యలు తప్పవన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానం వలె తాను సైతం చివరిలో ఉన్న కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి తనకు ఇన్ ఛార్జ్ బాధ్యతలు అప్పగించిన నారా చంద్రబాబు నాయుడుకు, యువ నేత నారా లోకేష్ లకు ఈ సందర్భంగా విక్కుర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అధికారులతో ఉన్న పరిచయాలు అలాగే శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అనుభవాలతో నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తానన్నారు. ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
పార్టీ కార్యక్రమాలతో పాటు కూటమి ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఇకమీదట అవనిగడ్డ నియోజక వర్గం ముందంజలో నిలవడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఇకమీదట అవనిగడ్డలోని తన కార్యాలయంలో నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఇన్ ఛార్జ్ గా విక్కుర్తి బాధ్యతలు స్వీకరించిన తరువాత నియోజకవర్గ స్థాయి సమావేశం మొదటిసారిగా నిర్వహించడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ సమావేశంలో పాల్గొన్నారు. విక్కుర్తి శ్రీనివాస్ సమావేశంలో మాట్లాడుతున్నంతసేపు సమావేశం చప్పట్లు, ఈలలతో దద్దరిల్లింది.
కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మోర్ల రాంబాబు, తుమ్మల





చౌదరి బాబు, బండే శ్రీనివాసరావు, నడకుదిటి జనార్ధన, మెండు లక్ష్మణరావు, మచిలీపట్నం పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, కార్పొరేషన్ డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, పైడిపాముల స్వప్న, బోలెం నాగమణి, సీనియర్ నాయకులు మండవ బాలవర్ధినరావు, విజయవాడ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిరిశం బాలకోటయ్య, లకనం నాగాంజనేయులు, గొర్రెపాటి రామకృష్ణ లతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉత్సాహంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం**
**గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని వైసిపి పాలకులుసర్వనాశనం చేశారు**
**రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్స్వర్ణ వార్డు 45 సిడింబి అగ్రహారంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, స్వర్ణ అవార్డు 45 తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారంరాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్ణవార్డులో ఇంటింటికి పర్యటించి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడుతూ.......గత వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన తప్పులను సరిదిద్దడంతో పాటు ప్రజలు మరియు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సి వచ్చింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడి దారుల్లో నమ్మకం, విశ్వాసం నింపుతూ రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగు తోంది అన్నారు.గత వైసిపి పాలకులు రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసి అమరావతి రాజధానిపై విషం చిమ్ముతూ రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడి ఏ విధంగా రాష్ట్రాన్ని నాశనం చేశా రో ప్రజలు గమనించారు అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించి ముందుకు వెళ్తుంటే దానికి కూడా మరల వైసిపి నేతలు మావిగన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని ప్రజలు గమనించి వైసీపీ నేతలకు బుద్ధి చెప్పాలి అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును కూడా వైసిపి నేతలు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం గా ముందుకు వెళుతున్నాయి అన్నారు.పెట్టుబడిదారులను గత వైసిపి పాలకులు బెదిరించి రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేశారని, దానివల్ల యువత భవిష్యత్తు ఎంతో దెబ్బతింది అన్నారు.కూటమి ప్రభుత్వం యొక్కరెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ, ప్రజల క్షేమ సమాచారాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది అన్నారు.ప్రజల నమ్మకం, విశ్వాసాన్ని పెంచుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, స్వర్ణ వార్డు 45 తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, స్వర్ణ వార్డు 45 తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, యార్లగడ్డ సీతారామయ్య,కొనకళ్ళ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ₹74,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**ఆపదలో ఉన్న కుటుంబాలకు కొండంత అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు**
**కానూరు పంచాయతీలో ఘనంగా చెక్కుల పంపిణీ చేపట్టిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, గోపు సత్యనారాయణ**
**నగదు రహిత వైద్యంతో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కొండంత ఆసరా**



మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. ఉదయం కానూరు పంచాయతీ పరిధిలోని వన్నారు కానూరు, సారంగిపాలెం గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం గోపు వరలక్ష్మి, పెద్దసింగు ఏడుకొండలు రెండు కుటుంబాలకు కలిపి మొత్తం ₹74,000/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గోపు సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ముఖ్య నేతల వ్యాఖ్యలు & కార్యక్రమ ముఖ్యాంశాలు:పేదరికాన్ని జయించేలా వైద్య సేవలు: కష్టకాలంలో ఉన్న పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించడం పట్ల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.
డా.ఎన్టీఆర్ వైద్య సేవతో ఉచిత చికిత్స: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా పెద్ద పెద్ద జబ్బులకు సైతం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పైసా ఖర్చు లేకుండా నగదు రహిత మెరుగైన వైద్యం లభిస్తుందని వివరించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం - కూటమి పాలనలో భరోసా: గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శ్రీ సరిగ్గా అమలు కాక ఆసుపత్రుల్లో రోగులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెరుగైన వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తోందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి, నాయకులు లంకె హరి, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, శేరు నరసింహారావు, కమ్మగట్టి అశోక్, గోపు వెంకన్న పాండు, బోట్ల వెంకటేశ్వరరావుతో పాటు ఇతర కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 6 ఆగస్టు 2026


## ధర్మాజీగూడెం పాతాళకుంట వాగును యుద్ధ ప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయండి.



ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం

పంచాయతీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.ధర్మాజీగూడెం గ్రామంలో పాతాళకుంట వాగును శుభ్రపరుస్తున్న కాలువను స్వయంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్య పనులను తక్షణ మరమ్మతులు చేపట్టి స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చలో దేవరపల్లి కార్యక్రమానికి బయలుదేరిన లింగపాలెం మండల వైసీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-లింగపాలెం

చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం. బుధవారం పొగాకు రైతులకు బాసటగా ఛలో దేవరపల్లి కార్యక్రమంకి విచ్చేయుచున్న మన ప్రియతమా నాయకులు వైఎస్ . జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకడానికి బయలుదేరి వస్తున్న నాయకులు కు కార్యకర్తలు కు జగన్ అన్నా ఆర్మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## మెగా యూత్ ఫోర్స్ నూతన కార్యవర్గానికి ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ఏర్పాటు చేసిన మెగా యూత్ ఫోర్స్ నూతన కార్యవర్గంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్గా కట్టా ఆది, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధిగా రామిశెట్టి కళ్యాణ్, ఏలూరు నగర కన్వీనర్గా దేవబత్తుల అరవింద్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో వారికి శాలువాలు కప్పి,పూల బొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు.రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ మెగా కుటుంబం సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నూతన కమిటీ సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.రక్తదాన శిబిరాలు, నేత్రదానం, ఇతర సేవా కార్యక్రమాల ద్వారా యువతను సమాజ సేవ వైపు ప్రోత్సహిస్తూ మెగా అభిమానుల గౌరవాన్ని మరింత పెంచాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షుడు వీరంకి పండు, ఇతర జనసేన నాయకులు, జనసైనికులు,వీర మహిళలు,మెగా అభిమానులు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రజాదర్బార్..

### -బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని అందజేశారు.పెదవేగి మండలం కొండరావుపాలెం గ్రామానికి చెందిన అక్కిన అనంతలక్ష్మికి రూ.1,40,000, యూ. కృష్ణకిషోర్కు రూ.80,158 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందించి, ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.తమ కష్టకాలంలో సహకరించిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి.అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విన్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## రసాయనశాస్త్ర అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి సమీపంలోని డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డీమ్డ్ విశ్వవి ద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ద్రోణవల్లి భార్గవికి ఆచార్య నాగార్జు న విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. రసాయనశాస్త్ర ఆచార్యుడు వల్లభనేని మాధవ రావు పర్యవేక్షణలో హైడ్రోజన్ పెరాక్సైడ్, ఆస్కార్బిక్ యాసిడ్, డోపమైన్ గుర్తింపునకు గ్రాఫిన్ ఆధారిత ఎలక్ట్రోడ్ల వినియోగంపై పరిశోధన నిర్వహించి రెండు అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఆర్. వెంకట్రావు, వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ప్రొ వైస్ ఛాన్సలర్లు జి. సాంబశివరావు, సి. నాగభాస్కర్, సీఈఓ ఎం. తేజ్ సాయి, విభాగాధిపతి టి. హరితతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ద్రోణవల్లి భార్గవిని అభినందించారు.

## జీవో నెంబర్ 21,31ని తక్షణమే రద్దు చేయాలి.

**ఏలూరు జిల్లా ఏఐటీయూసీ డిమాండ్.**



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆటో,మోటర్ ట్రాన్స్పోర్ట్ వాహనాలపై భారీగా జరిమానాలు పెంచే జీవో నెంబర్లు 21, 31ని తక్షణమే రద్దు చేయాలని ఏ ఐ టి యు సి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో ఉన్న మదర్ థెరిస్సా ఆటో స్టాండ్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఆటో, మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభల గోడపత్రికలను ఏఐటీయూసీ నాయకులు, ఆటో కార్మికులు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ అనుబంధ ఏపీ ఆటో మరియు మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాలుగో మహాసభలు ఆగస్టు 20,21 తేదీలలో విశాఖ పట్నంలో జరుగుతున్నాయని శ్రీనివాస్ డాంగే తెలిపారు. మహాసభల గోడపత్రికల ను ఆవిష్కరించిన అనంతరం డాంగే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. హెవి వెహికల్ డ్రైవర్లకు కనీస వేతనం నెలకు 36,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేదూరి జగన్, షేక్ ఆసిఫ్, వై బాబు, బి సంజయ్ రావు, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఫార్సు మేరకే ఎరువుల వినియోగం.. అధిక దిగుబడులకు ఇదే మార్గం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి, నూగొండపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి జె. భవాని రైతులకు వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్యవంతమైన నారును పెంచడంతో పాటు సిఫార్సు మేరకే ఎరువులు వినియోగించాలని, మోతాదుకు మించి నత్రజని ఎరువులు వేయొద్దని సూచించారు. భాస్వరం ఎరువును దమ్ములోనే పూర్తి మోతాదులో వేయాలని, నత్రజని ఎరువులను పంట దశలకు అనుగుణంగా విడతల వారీగా వినియోగించాలని తెలిపారు. నూతన సాగు పద్ధతుల ద్వారా రైతుల ఆదాయం పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి కె. జ్యోతి ప్రియాంక, గ్రామ ఉద్యాన సహాయకులు ధ్యానేష్ అపర్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## మామూళ్లు మత్తులో అటవీ శాఖ అధికారులు

**అటవీ భూములలో అక్రమ మైనింగ్.**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ముసునూరు మండల పరిధిలో గోపవరం శివారు ప్రాంతమైన వెంకటాపురం అడవిలో అక్రమ మైనింగ్. ఒక ట్రిప్పుకు వచ్చి 1000 రూపాయలు నుంచి 1500 రూపాయలు వరకు డిమాండ్ చేసి తోలుతున్న వైనం. మూతినేని కిషోర్ ఆధ్వర్యంలో ఈ అడవిలో అక్రమ మైనింగ్ జరుగుతుంది. వెంకటాపురం గ్రామ ప్రజలు తీవ్ర ఆరోపణలు గుప్పెత్తిస్తున్నారు.ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో అతివేగంతో నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురవుతున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. పర్మిషన్ ఉందా అని వెంకటాపురం గ్రామ ప్రజలు అడిగితే పర్మిషన్ ఉంది మమ్మల్ని ఎవ్వడు ఆపేది అంటూ దురుసుగా ప్రవర్తించిన మూతినేని కిషోర్ గ్రామస్తులు తెలిపారు.అటవీ భూములలో ఎవరు ఇచ్చారు పర్మిషన్ అని ప్రశ్నిస్తే మేము డబ్బులు ఇచ్చి తెచ్చుకున్నాం అని ధీమాగా సమాధానం చెబుతున్న వైనం గ్రామంలో జరుగుతోంది.దీనిపై రెవెన్యూ అడవి శాఖ పోలీస్ శాఖ వారు స్పందించి ఈ అక్రమ మట్టి తవ్వకాల్ని ఆపాలని వెంకటాపురం ప్రజలు కోరుతున్నారు.

## శాకంబరీ అలంకారంలో భక్తులను కటాక్షించిన బాలా త్రిపురసుందరి

- బాలా త్రిపురసుందరి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో సారె సమర్పణ..
- ముక్తేశ్వరస్వామికి విశేష అభిషేకాలు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పరాభవ నామ సంవత్సరం ఆషాఢ బహుళ సప్తమి బుధవారం వరాహ పుష్కరిణి సమీపంలోని బాలా త్రిపురసుందరి సమేత ముక్తేశ్వరస్వామి దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముక్తేశ్వరస్వామికి నిత్యారాధనతో పాటు మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, బాలా త్రిపురసుందరి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన, శ్రీచక్రార్చన వైభవంగా నిర్వహించారు. అనంతరం బాలా త్రిపురసుందరి దేవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరీ అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో దేవీ నారాయణీయం, లలితా సహస్రనామ పారాయణం, దేవీ ఖడ్గమాల, వాసవి మాత పారాయణం, భక్తి గానామృతం నిర్వహించి ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన మహిళలతో బాలా త్రిపుర సుందరి అమ్మవారికి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ విశేష పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## దెందులూరులో గృహ నిర్మాణాల అక్రమాలపై సమీక్ష

### దోషులపై కఠిన చర్యలు తప్పవు: ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ అధికారులతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల నిర్మాణాల పేరుతో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాకుండానే బిల్లులు చెల్లించడం, తప్పుడు పనులు చూపించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం, డ్వాక్రా మహిళల రుణాల విషయంలో కూడా అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు.ఈ వ్యవహారాలపై కూటమి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా ఆస్తుల జప్తుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, డీఈ వివేకానంద, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో పాలింగి వారి పేటలో ఇంటింటి ప్రచారం

### "2 ఏళ్ల నమ్మకం" కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు వివరించిన నాయకులు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమం కొత్తపేట మండలం కొత్తపేట శివారు పాలంగి వారిపేటలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వ ప్రగతి నివేదికను అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ వాటిని ప్రాధాన్యత క్రమంలో నమోదు చేసుకున్నారు. ప్రచారంలో భాగంగా 144వ బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని క్రమబద్ధంగా సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, కో-క్లస్టర్ ఇన్చార్జి బూసి భాస్కర్రావు, మందపల్లి దేవస్థానం పాలకవర్గ సభ్యుడు కొత్తపల్లి వెంకటరమణ, బూత్ కో-కన్వీనర్ పాలంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బృందావనం పార్కుల ఎస్ డబ్ల్యుపీసీ షెడ్ నిర్మాణం.




ప్రజాభూమి ప్రతినిధి-లింగపాలెం

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం అన్నపనేని వారి గూడెం గ్రామపంచాయతీలో చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ సారధ్యంలో ఒకప్పుడు వెలవెలబోయిన ఎస్ డబ్ల్యు పి సి షెడ్. నేడు పచ్చదనానికి, పరిశుభ్రతకు, ఆరోగ్యానికి ప్రతీకగా మారింది. చుట్టూ నేచురల్ ఫెన్సింగ్, వెర్మీ పిట్స్లో సేంద్రియ ఎరువు తయారీ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు వంటి సుందరీకరణ కార్యక్రమాలను చేపట్టి గ్రామానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన మరియు చుట్టుపక్కల పూల తోటల వేసిన మొక్కలను బృందావనంలో తయారుచేసిన పిడిఓ అశోక్ గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు.

## సబుద్యోగిని కోల్పోవటం చాలా బాధాకరం.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు రిజిస్ట్రార్ కార్యాలయం లో ఆరేటి హనుమ కుమార్, ఉద్యోగ బాధ్యతలతో భాగంగా,ఇటీవల భీమడోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం. లో హనుమ మృతి చెందారు,హనుమ మృతితో రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మంచి చిరుద్యోగిని కోల్పోవడం చాలా బాధాకరమని సహ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ,బుధవారం హనుమ కు రిజిస్ట్రార్ శ్రీనివాసరావు,,ఆడిట్ రిజిస్ట్రార్ భాస్కర్,సబ్ రిజిస్ట్రార్, నాగేశ్వరరావు, రాష్ట్ర దస్తావేజుల సంఘ అధ్యక్షులు పెనుమాక వెంకట సుబ్బారావు హనుమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్య క్రమం లో రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి సైకిల్ అందించిన వాకర్స్ క్లబ్




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పోడూరు మండలం మట్టపర్రు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని పెచ్చెట్టి సువార్త పాలకొల్లు పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతూ రోజూ కళాశాలకు రావడానికి గాను ఇబ్బంది పడుతున్న విషయం వాకర్స్ క్లబ్ దృష్టికి రావడం తో స్పందించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు ఆమెకు బుధవారం క్లబ్ సభ్యులతో కలిసి 7 వేల రూపాయలు విలువైన సైకిల్ ను అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,జవ్వాజి కల్యాణ్, నంబూరి గంగా పవన్, కర్రి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ దేవరపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా తాళ్లపూడి మండలం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.తాళ్లపూడి మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) జొన్నకూటి పోసిరాజు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు దేవరపల్లికి చేరుకుని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కొలిశెట్టి నాగేశ్వరరావు, తిగిరిపల్లి వెంకట్రావు, చిర్రా గంగారావు, తిగిరిపల్లి ప్రసాద్, రాజ్ కుమార్, అశోక్, రాజేష్, చైర్మన్ బట్టు సుబ్బారావు, గణశాల మణి, బాలాజీ, కొండా, లక్ష్మణ్ వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

గురువారం 6 ఆగస్టు 2026


## ర్యాలి సచివాలయాన్ని సందర్శించిన డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి

### సీజనల్ వ్యాధుల నివారణ, పన్నుల వసూళ్లు, పారిశుధ్యంపై అధికారులకు కీలక ఆదేశాలు.

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామ సచివాలయాన్ని కొత్తపేట డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి కె. సురేష్ కుమార్ బుధవారం సందర్శించి, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయంలోని ప్రతి శాఖ పనితీరును సమీక్షించిన ఆయన, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పలు కీలక సూచనలు చేశారు. ఆరోగ్య శాఖ సిబ్బంది (ఏఎన్ఎంలు) సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తుగా ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాల పాటింపు, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శితో ఇంటి పన్ను, ఇతర పన్నుల (ట్యాక్సెస్, నాన్-ట్యాక్సెస్) వసూళ్ల పురోగతిని సమీక్షించిన ఆయన, బకాయి పన్నులను సకాలంలో పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు గ్రామంలోని మంచినీటి ట్యాంకుల్లో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేపట్టడంతో పాటు ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్-2026 నిబంధనల ప్రకారం తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయంగా నిర్వహించే విధానంపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను సందర్శించి నిర్వహణను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించి, క్లాప్ మిత్రాలు, సంబంధిత సిబ్బందికి నిర్వహణపై పలు సూచనలు చేస్తూ, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు (పూర్తి అదనపు బాధ్యతలు), జిల్లా పంచాయితీ వనరుల కేంద్ర రిసోర్స్ పర్సన్ యు. చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి వి. నాగశ్రీ, గ్రామ సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.



## నీటిపారుదల వనరుల ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

### కలెక్టర్ :ఆర్.మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

నీటిపారుదల వనరుల ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. బుధవారం కలెక్టరేట్ నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో డివిజన్, మండల స్థాయి ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని కాలువలు, చెరువులు, డ్రైన్లు, ఇతర నీటిపారుదల వనరులపై జరిగిన ఆక్రమణలను గుర్తించి నిబంధనల మేరకు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి మండలంలో కాలువలు, చెరువులు, హెడ్‌వర్క్ వారీగా ఆక్రమణల పూర్తి వివరాలను నమోదు చేసి ప్రత్యేక రిజిస్టర్లు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన ఆక్రమణలపై రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే



శాఖలు సమన్వయంతో పనిచేసి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు.రిజిస్టర్లపై సంబంధిత వీఆర్‌వోలు, తహసీల్దార్లు, ఇరిగేషన్ అధికారులు, వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుల ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అనంతరం భౌతిక పరిశీలన నిర్వహించి నిబంధనల ప్రకారం ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, డి ఆర్ ఓ వి సుబ్బారావు, ఇరిగేషన్ ఎఈ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి

### కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మాదకద్రవ్యాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరమని,యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ చాంబర్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, విద్య వైద్య ఆరోగ్య రవాణా తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలు అంశాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2021 నుంచి ఇప్పటి వరకు 105 గంజాయి కేసులు నమోదు చేసి 405 మందిని నిందితులుగా గుర్తించగా,



3,536 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన 50 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సఖినేటిపల్లిలో ఇటీవల ఏడుగురిని అరెస్టు చేసి 4. 690 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.జిల్లాలో 10 హాట్‌స్పాట్‌లు, 37 నిర్జన ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు, డ్రోన్ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో 5,217 కాట్పా కేసులు నమోదు చేసి రూ.4.68 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో భాగంగా 661 ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి 558 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఆగస్టు 6 నుంచి 20 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 6, 28 తేదీలలో డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అంతేకాకుండా ప్రజా రవాణా ప్రాంగణం, ప్రభుత్వ ఉద్యోగ కార్యాలయాల్లో మాదకద్రవ్యాల నియంత్రణ, మొబైల్ డిజిటలైజేషన్ వంటి అంశాలపై అవగాహన కలిగిస్తామని కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తోందన్నరు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి సుబ్బారావు, జిల్లా ఎడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తె, ప్రజా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని పంచాయితీల్లో విఆర్ఓ ఖాళీ సిబ్బందిని తక్షణమే నియమించాలి

### సిపిఎం పార్టీ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వీఆర్వో పోస్టులతో పాటు ఇతర ఖాళీ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, కూనవరం మండలంలో మొత్తం 11 గ్రామ సచివాలయాలు ఉండగా, గతంలో 16 పంచాయతీలకు 16 మంది రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించేవారని, సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో 16 పంచాయతీలను 11 సచివాలయాలుగా మార్చినప్పటికీ ప్రస్తుతం మండలం మొత్తం ఐదుగురు వీఆర్వో లే ఉన్నారు వారితోనే మండల మొత్తం 16 పంచాయతీలు వ్యవస్థ నడిపిస్తున్నారు కావున అన్ని పంచాయతీలకు అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించకపోవడం వల్ల రెవెన్యూ సేవలు దెబ్బతిన్నాయని విమర్శించారు.ప్రస్తుతం ఒక్కో వీఆర్వో కి రెండు నుంచి మూడు పంచాయితీలు బాధ్యతలు అప్పగించడంతో ప్రజలకు అవసరమైన సమయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ధ్రువపత్రాలు, భూ సంబంధిత సేవలు, రెవెన్యూ సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందని అన్నారు.అదనపు బాధ్యతల కారణంగా సర్ (ఓటు హక్కు నియంత్రణ) తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఒకవైపు ఓటర్ వెరిఫికేషన్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేలో బీఎల్వో అధికారులుగా



వీఆర్వో లనే నియమించగా, మరోవైపు పంచాయితీల పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యతలను కూడా వారిపైనే మోపడం వల్ల విధుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముంపు మండలాలపై కపట ప్రేమ చూపిస్తూ, ఏజెన్సీ ప్రాంతాలపై వివక్ష చూపడం తగదన్నారు. అలాగే గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహించాల్సిన సిబ్బందిని కూడా పోలవరం ప్రాజెక్టు సర్వేలు, ఐటీడీఏ కార్యాలయ పనులకు వినియోగించడం వల్ల గ్రామస్థాయిలో ప్రజా సేవలు మరింత దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అందువల్ల మండలంలోని అన్ని సచివాలయాల్లో వెంటనే వీఆర్వో పోస్టులను భర్తీ చేయడంతో పాటు అన్ని కాళీ సిబ్బంది పోస్టులను నియమించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు తెల్లం తమ్మయ్య వియిక కన్నయ్య తొండా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



### సీనియర్ టీడీపీ కార్యకర్త రేగడమిల్లి సత్యనారాయణకు ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త రేగడమిల్లి సత్యనారాయణ (80) మృతి పార్టీకి తీరని లోటని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు.ఆయన భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన పార్టీ అభివృద్ధికి, గ్రామంలో టీడీపీ బలోపేతానికి ఎన్నో సంవత్సరాలుగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలను పార్టీ శ్రేణులు ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొఠారి వెంకట్రావు, కరుటూరి వెంకటేశ్వరావు, కూచిపూడి గణపతి కృష్ణ, కాకర్ల సత్యేంద్ర, కవల రామాంజనేయులు, డాక్టర్ సూరిబాబు తదితరులు పాల్గొని రేగడమిల్లి సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## రాజీమార్గమే రాజమార్గం: జడ్జి లక్ష్మీకుమారి

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

కక్షీదారుల మధ్య వివాదాలను పరిష్కరించడానికి రాజీమార్గమే రాజమార్గమని అందుకు సంబంధించి మధ్య వర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకోవచ్చని రామచంద్రాపురం అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి బి. హెచ్. వి. లక్ష్మీ కుమారి అన్నారు. మండల లీగల్ సెల్ సర్వీ సెస్ అథారిటీ ఆధ్వర్యంలో మీడియేషన్ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 1 నుండి 7 ఆగస్టు 2026 వరకు జరుగు వారోత్సవాల్లో భాగంగా బుధవారం అదనపు జిల్లా జడ్జి లక్ష్మీ కుమారి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో నుండి స్థానిక మెయిన్ రోడ్డు మీదుగా పట్టణం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేసులు సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వమే మేలు



అంటూ నినాదాలు చేశారు. అనంతరం కోర్టు ప్రాంగణం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియేషన్ కేంద్రం వద్ద కక్షిదారులతో జిల్లా జడ్జ్ లక్ష్మీ కుమారి మధ్య వర్ధత్వంపై మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటే శ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నిజాం శారద, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. తారకేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి నీలం మధుసూద నరావు, మండల లీగల్ సెల్ సభ్యుడు బొడ్డపాటి సురేష్ కుమార్, మీడియేషన్ న్యాయవాదులు దొమ్మలపాటి సత్యనారాయణ, ఎస్ బి ఎస్ కుమారస్వామి, బండి శ్రీనివాసరావు న్యాయవాదులు కముజు సూర్యనారాయణ, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి, పి గోవిందాచార్యులు, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిని, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు

## అద్భుత ఫలితాలు సాధించిన మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు

### పలువురు ప్రసంశలు అభినందనలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

బుధవారం ప్రకటించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ నాలుగవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ డాక్టర్ లయన్ జి.వి.రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్సీలో టి. శాంతి స్వరూప- 9.6%,సి.హెచ్. అలేఖ్య 9.4,సి. హెచ్. శ్రీ లలిత - 9.2, కె. రామలక్ష్మి 9.0 జిపిఏ సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 14 మంది విద్యార్థులు ఈ కోర్స్ నందు 8.5 కంటే ఎక్కువ జిపిఏ సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బీఎస్సీ జువాలజీ నందు పి. దివ్య- 9.4,జయ శ్రీ సత్య 9.0,కె. చంద్రకళ - 9.0 సాధించారని పేర్కొన్నారు.బి .కామ్ నందు పి. తులసి జగదీశ్వరి- 8.6,బిసిఏ నందు యు.సాయి అనిత 8.5 జిపిఏ సాధించినట్లు వెల్లడించారు. అనంతరం ప్రిన్సిపల్ పి.




వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పటిష్ట వార్షిక ప్రణాళిక, అత్యుత్తమ బోధన ద్వారా ప్రతి సెమిస్టర్ నందు తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధినేత జి.వి.రావు, ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, డిగ్రీ కళాశాల సిబ్బంది అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దాడులు పెరిగాయి: టీడీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుండగా, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దాడుల ద్వారా రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు. ఉరవకొండలో టీడీపీ కార్యకర్తలపై దాడుల కేసులో వైసీపీ నేత విశ్వేశ్వరరెడ్డిని ముందస్తు అరెస్టు చేసేందుకు పోలీసులు వెళ్లిన సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు పోలీసులను అడ్డుకోవడం, పోలీసు వాహనాలపై గ్యాస్ వెల్డింగ్ సిలిండర్లు, రాళ్లు, భవన నిర్మాణ సామగ్రి విసరడం వల్ల పలువురు పోలీసులు, విలేకర్లు గాయపడినట్లు పేర్కొన్నారు. పోలీసు వాహనాలపై విసిరిన సిలిండర్లు పేలివుంటే భారీ ప్రమాదం జరిగేదని, జనావాసాల మధ్య ఇటువంటి ఘటనలు అత్యంత ఆందోళనకరమని వారు అన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే వైసీపీ ఈ తరహా ఘటనలకు పాల్పడుతోందని టీడీపీ నాయకులు ఆరోపించారు. అలాగే "ఏపీ జెన్‌జీ వార్" పేరిట నిర్వహిస్తున్న సమావేశాల్లో ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి పల్లి ఏసు సంయుక్త ప్రకటనలో అభిప్రాయాలను వెల్లడించారు.

## అప్పన్నవీడులో పంట పొలాలను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

పెదపాడు మండలంలోని అప్పనవీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ డా" మనజీర్ జిలాని సమూన్, వ్యవసాయ పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ఉండేందుకుగాను ఉపయోగపడే పంటలను రైతులు వేయాలని సూచించారు. ఎల్ నీనో ప్రభావం గురించి ఆ తాళ్లన్నీ కంప్లీట్ చేసేది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ సంస్థ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ గురించి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.రైతలు స్పందిస్తూ ఎరువులు పంపిణీలో ఇబ్బందులు ఏమి లేవని హర్షం వ్యక్తం చేశారు, వారు రైతులను తప్పకుండా పంట బీమా చేసుకోవాలని సూచించారు, ప్రతి ఒక్క రైతు కూడా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ సంస్థ రూపొందించిన యాప్ ఉపయోగించుకోవాలన్నారు.తద్వారా రైతులకు ఎరువులే కాకుండా ఇతర వ్యవసాయ సమాచారము పొందగలరని తెలిపారు, అదేవిధంగా రైతులు తమ సొంతంగా తాము పంట నమోదు కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కరీం , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి

చాట్రాయి మండలంలోని చాట్రాయి గ్రామం నందు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. శివశంకర్ రైతులకు ఎల్నీనో వాతావరణ పరిస్థితులు వర్షాభావాన్ని బట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని , ఆరుతడి పంటలను సాగు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగినది. వరి పంట సాగు చేసే ప్రతీ రైతులు కచ్చితంగా పీఎం ఎఫ్బి వై పంటల బీమాను పొందవలెనని తెలియచేసినారు. ఒక ఎకరానికి వరి 840 రూపాయలు, మినుము 300రూపాయలు ఆగస్ట్-15 లోపు ప్రీమియం చెల్లించిన యెడల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని రైతులకు అవసరమైన యూరియా, డిఏపి స్టాకులు ప్రాథమిక సహకార కేంద్రంలో, రిటైల్ షాపుల నందు సమృద్ధిగా ఉన్నాయని రైతులకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ఉపయోగాలు , ఏపీ ఎఫ్ ఆర్ ఉపయోగాలు తెలియజేయడం జరిగినది. పంటలు సాగు చేస్తున్న ప్రతీ రైతుకి ఏపీ ఏఐఎం ఎస్ యాప్ ద్వారా యూరియా , డి ఏ పిఇవ్వబడును అని తెలియపరచబడినది.రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సాధించాలని జీవామృతం,ఘనజీవామృతం వాడడం వలన మొక్కలు నీటి ఎద్దడిని 15 రోజులు వరకు తట్టుకుంటాయని మండల వ్యవసాయ శాఖ అధికారి బి .శివశంకర్ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకసభ స్పీకర్ ఓం బిర్లాకి “అమరావతి” పుస్తకాన్ని అందజేసిన ఎంపీలు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
న్యూఢిల్లీ లోకసభ స్పీకర్ ఓం బిర్లాకి “అమరావతి” పుస్తకాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు టీడీపీ ఎంపీలతో అనంత పురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కలిసి అందజేయడం జరిగింది. మంగళవారం రాత్రి ఈ పుస్తకంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటించిన నాటి నుంచి, రైతులు స్వచ్ఛందంగా భూములు సమీకరించిన చారిత్రక భూసమీకరణ (ల్యాండ్ పోలింగ్) ప్రక్రియ, అనంతరం గత ప్రభుత్వ హయాంలో అమరావతి రాజధానిపై తీసుకున్న నిర్ణయాలతో రైతులు సాగించిన ఉద్యమం, అలాగే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చర్యల వరకు జరిగిన పరిణామాలను సమగ్రంగా పొందుపరిచారు. పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు--2026 ద్వారా అమరావతికి ఆంధ్రప్రదేశ్ ఏకైక శాశ్వత రాజధానిగా చట్టబద్ధ హోదా కల్పించబడటం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి యొక్క దూరదృష్టి, ప్రాధాన్యతను దేశ అత్యున్నత వేదికపై పరిచయం చేయడం ఎంపీ అంబిక ఆనందంగా ఉందన్నారు.

## తల్లిపాలే బిడ్డకు అమృతం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదల, వ్యాధి నిరోధక శక్తి పెంపులో తల్లి పాత్ర అత్యంత కీలకమని అంగన్వాడి కార్యకర్త రాజేశ్వరి తెలిపారు, బుధవారం పట్టణంలోని న్యూ హస్నాబాద్ మూడవ అంగన్వాడి కేంద్రంలో హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుధా వరలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ శాంతి ఆధ్వర్యంలో సూచనలతో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమన్నారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడం పాటు అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రయోజనాలను సరైన పాలిచ్చే విధానం, తల్లి- శిశువు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలు,బాలింతలతో కలిసి తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు , అంగన్వాడీ కేంద్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేసిన టీడీపీ నాయకులు




**ఘనంగా ఎమ్మెల్యే అమిలినేని జన్మదినోత్సవ వేడుకలు**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దురదకుంట గ్రామంలో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామ పెద్దలు 30 వేల రూపాయలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా వితరణ చేయడం జరిగింది. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు, టీడీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## రీ-సర్వే, ఈ-పంట నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**-శిరివరంలో గ్రౌండ్ ట్రూథింగ్, ఈ-కేవైసీ ప్రక్రియ పరిశీలన**
**-రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
లేపాక్షి మండలం శిరివరం రెవెన్యూ గ్రామంలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పర్యటించి, రీ-సర్వే, ఈ-పంట నమోదు, గ్రామ సచివాలయ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందించడంతో పాటు రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. శిరివరం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్--222లో 11.29 ఎకరాల పట్టా భూమిలో జరుగుతున్న రీ-సర్వే “గ్రౌండ్ ట్రూథింగ్” ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జీటీ ఈ-కేవైసీ విధానాన్ని తనిఖీ చేసి, రీ-సర్వే ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. భూమి యజమానులకు రీ-సర్వే ప్రయోజనాలు, ఈ-కేవైసీ ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే సర్వే నంబర్లో రైతు వినోద్ సాగు చేసిన మొక్కజొన్న పంటను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ యాప్ ద్వారా జరుగుతున్న ఈ-పంట నమోదు ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. ప్రతి రైతు సాగు చేసిన పంటను తప్పనిసరిగా డిజిటల్ విధానంలో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంటల వివరాల నమోదు, మద్దతు ధర వంటి ప్రయోజనాలు పొందేందుకు ఈ-పంట నమోదు అత్యంత కీలకమని తెలిపారు. అధికారులు ప్రతి రైతు వద్దకు వెళ్లి ఖచ్చితమైన వివరాలతో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం శిరివరం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. సచివాలయ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ పర్యటనలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హమాలీలకు క్యూఆర్ కష్టాలు...!! -రెట్టింపు శ్రమ, పేదల కడుపుపై భారం

- ప్రతి బస్తాకు స్కానింగ్ -గంటల తరబడి నిలిచిపోతున్న లారీలు
- 40--50 చౌక దుకాణాలకు ఇంకా చేరని బియ్యం
- విధానం రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ బియ్యం బస్తాలకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ విధానం ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోందని కార్మిక సంఘాలు, హమాలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకత పేరుతో తీసుకొచ్చిన ఈ విధానం కారణంగా రేషన్ బియ్యం సరఫరా నత్తనడకన సాగుతుండడంతో వేలాది పేద కుటుంబాలు నెలవారీ కోటా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు స్టాక్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీలపై రెట్టింపు పని భారం పడుతోంది. దీంతో ప్రభుత్వం ఈ విధానాన్ని పునఃసమీక్షించి వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ, హమాలీ యూనియన్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నిలిచిపోతున్న సరఫరా వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత రేషన్ బియ్యం సరఫరా వ్యవస్థ గణనీయంగా మందగించింది. గతంలో స్టాక్ పాయింట్కు చేరిన లారీలను గంట నుంచి గంటన్నర వ్యవధిలో ఖాళీ చేసి అదే రోజు రేషన్ దుకాణాలకు బియ్యం పంపిణీ చేసేవారు. ప్రస్తుతం ప్రతి బియ్యం బస్తాకు క్యూఆర్ కోడ్ స్కానింగ్, నమోదు ప్రక్రియను స్టాక్ పాయింట్లోనే నిర్వహించాల్సి రావడంతో ఒక్క లారీని అన్లోడ్ చేయడానికే ఎనిమిది నుంచి తొమ్మిది గంటల సమయం పడుతోంది. ఫలితంగా ఒక రోజు పూర్తయ్యే పని రెండు, మూడు రోజులకు చేరుకుంటోంది. లారీలు స్టాక్ పాయింట్ల వద్ద గంటల తరబడి నిలిచిపోవడంతో తదుపరి లోడ్లు కూడా దిగేందుకు అవకాశం లేక రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. దీంతో బియ్యం రేషన్ దుకాణాలకు చేరడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచే ప్రారంభం కావాల్సిన పంపిణీ నాలుగు, ఐదు తేదీలు దాటినా పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవడంతో వేలాది మంది లబ్ధిదారులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. హిందూపురం స్టాక్ పాయింట్తో పాటు కదిరి, ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని పలు స్టాక్ పాయింట్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఒక్కో స్టాక్ పాయింట్ పరిధిలో 40 నుంచి 50 చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరా ఆలస్యమవుతుండటంతో పేదలకు సకాలంలో రేషన్ అందడం లేదు. పారదర్శకత కోసం తీసుకొచ్చిన విధానం సరఫరా వ్యవస్థనే స్తంభింపజేసిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఈ విధానాన్ని సమీక్షించి, సరఫరా ప్రక్రియకు ఆటంకం కలగకుండా తగిన మార్పులు చేయాలని హమాలీలు, కార్మిక సంఘాలు, రేషన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

**గంటలో పూర్తయ్యే పని... ఇప్పుడు తొమ్మిది గంటలు**

బియ్యం బస్తాలకు క్యూఆర్ కోడ్ విధానం అమల్లోకి రావడంతో స్టాక్ పాయింట్లలో అన్లోడింగ్ ప్రక్రియ పూర్తిగా మందగించింది. గతంలో 650 బియ్యం బస్తాలు ఉన్న ఒక లారీని హమాలీలు గంట నుంచి గంటన్నర వ్యవధిలోనే ఖాళీ చేసి, అదే రోజు రేషన్ దుకాణాలకు సరఫరా చేసే ప్రక్రియను వేగంగా పూర్తి చేసేవారు. ప్రస్తుతం ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్ స్కానింగ్, వివరాల నమోదు వంటి ప్రక్రియలు తప్పనిసరి కావడంతో ఒక్క లారీని దించడానికే ఎనిమిది నుంచి తొమ్మిది గంటల సమయం పడుతోందని హమాలీలు చెబుతున్నారు. ఒక లారీ దించేందుకు దాదాపు రోజంతా సమయం వెచ్చించాల్సి రావడంతో మిగిలిన లారీలు స్టాక్ పాయింట్ల వద్దే నిలిచిపోతున్నాయి. దీంతో రోజుకు దించాల్సిన మూడు నుంచి నాలుగు లారీల స్థానంలో ఒక్క లారీని మాత్రమే ఖాళీ చేయగల పరిస్థితి నెలకొంది. ఈ జాప్యం కారణంగా తదుపరి లారీల రాకపోకలు కూడా ఆలస్యమవుతూ మొత్తం రేషన్ సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇక హమాలీలు బరువైన 50 కిలోల బస్తాలను మోస్తూనే, ప్రతి బస్తా క్యూఆర్ కోడ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి ఉండాల్సి రావడం వల్ల శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పని గంటలు గణనీయంగా పెరిగినా, కూలి మాత్రం యథాతథంగానే ఉండటంతో వారి ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల శ్రమ పెరగడం, సరఫరా వేగం తగ్గిపోవడం, పేదలకు బియ్యం ఆలస్యంగా చేరడం వంటి పరిణామాలు ఈ కొత్త విధానం అమలులో ఉన్న లోపాలను స్పష్టంగా బయటపెడుతున్నాయని కార్మిక సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

**హమాలీలకు నరకయాతన**

క్యూఆర్ కోడ్ విధానం వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నది స్టాక్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలేనని కార్మికులు అంటున్నారు. గతంలో లారీ నుంచి బస్తాలు దించి స్టాక్ చేసిన వెంటనే పని పూర్తయ్యేది. ఇప్పుడు ప్రతి బస్తాను దించిన తర్వాత క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నమోదు చేసే వరకు అక్కడే ఉండాల్సి వస్తోంది. బరువైన 50 కిలోల బస్తాలను గంటల తరబడి మోస్తూ, క్రమపద్ధతిలో అమర్చుతూ, స్కానింగ్ పూర్తయ్యే వరకు వేచి ఉండాల్సి రావడం వల్ల తీవ్ర శారీరక శ్రమ పడుతోందని వారు వాపోతున్నారు. పని గంటలు పెరిగినా, అదనపు కూలి లేకపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది.

**పేదల కడుపుపై ప్రభావం**

రేషన్ బియ్యంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై క్యూఆర్ కోడ్ విధానం ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. ప్రతి నెల ఒకటో తేదీ నుంచే అందాల్సిన బియ్యం నాలుగు, ఐదు తేదీలు దాటినా అనేక చౌక ధరల దుకాణాలకు చేరకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవించే కుటుంబాలకు రేషన్ బియ్యమే ప్రధాన ఆధారం కావడంతో, సరఫరా ఆలస్యం వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చాలా మంది లబ్ధిదారులు బియ్యం కోసం రేషన్ దుకాణాల చుట్టూ పలుమార్లు తిరుగుతున్నా, స్టాక్ ఇంకా రాలేదు అనే సమాధానమే వినిపిస్తోందని వాపోతున్నారు. దీంతో కొందరు అప్పులు చేసి లేదా మార్కెట్లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజువారీ ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న పేదలకు ఇది అదనపు ఆర్థిక భారంగా మారింది. ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన విధానం చివరకు పేదల ఆహార భద్రతకే ఆటంకంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ పంపిణీలో చిన్నపాటి జాప్యం కూడా వేలాది కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అందువల్ల క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. సాంకేతికతను అమలు చేయడమే కాకుండా, పేదలకు ప్రతి నెలా నిర్ణీత తేదీల్లో నిరాటంకంగా బియ్యం అందేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ అసలు బాధ్యత అని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పరిష్కారం ఇదేనా....!**

ప్రస్తుతం స్టాక్ పాయింట్లలోనే ప్రతి బియ్యం బస్తాకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ నిర్వహించడం వల్ల అన్లోడింగ్ ప్రక్రియ గంటల తరబడి సాగుతోంది. దీంతో లారీలు నిలిచిపోవడం, రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా ఆలస్యం కావడం, చివరకు పేదలకు సకాలంలో బియ్యం అందకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే స్టాక్ పాయింట్ల నుంచి ముందుగా బియ్యాన్ని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసి, అనంతరం ఆయా రేషన్ డీలర్లు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసే సమయంలో క్యూఆర్ కోడ్ స్కానింగ్ నిర్వహించే విధంగా ప్రభుత్వం మార్పులు చేస్తే సరఫరా వ్యవస్థకు ఎలాంటి ఆటంకంథ ఉండదని హమాలీలు, కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇలా చేస్తే స్టాక్ పాయింట్లలో లారీలు గంటల తరబడి నిలిచిపోకుండా ఉంటాయని, హమాలీలపై పని భారం తగ్గుతుందని, అదే సమయంలో ప్రభుత్వం ఆశిస్తున్న పారదర్శకత కూడా కొనసాగుతుందని వారు సూచిస్తున్నారు.

**క్యూఆర్ కోడ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి -- ఓబుల్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

పారదర్శకత పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ విధానం క్షేత్రస్థాయిలో పూర్తిగా విఫలమైంది. రేషన్ బియ్యం సరఫరా తీవ్రంగా ఆలస్యమవుతోంది. పేదలకు సకాలంలో బియ్యం అందడం లేదు. స్టాక్ పాయింట్లలో హమాలీలు రోజంతా శ్రమిస్తున్నా ఒక లారీని కూడా పూర్తిగా ఖాళీ చేయలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వానికి సాంకేతిక విధానాలపై అభ్యంతరం లేదు. అయితే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వాటిని అమలు చేయడం సరికాదు. స్టాక్ పాయింట్లలో కాకుండా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేసే సమయంలో క్యూఆర్ కోడ్ స్కానింగ్ నిర్వహించేలా మార్పులు చేయాలి. లేకపోతే ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు, ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

**రోజంతా శ్రమిస్తున్నా పని పూర్తికావడం లేదు -- శ్రీరాములు, హమాలీ యూనియన్ కార్యదర్శి**

గతంలో ఒక లారీ బియ్యం బస్తాలను గంట నుంచి గంటన్నరలో ఖాళీ చేసేవాళ్లం. ఇప్పుడు ప్రతి బస్తాకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయడం వల్ల ఒక లారీని దించడానికే ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు పడుతోంది. బరువైన బస్తాలను మోస్తూనే స్కానింగ్ పూర్తయ్యే వరకు వేచి ఉండాల్సి వస్తోంది. పని గంటలు రెట్టింపయ్యాయి. శ్రమ పెరిగినా కూలిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. లారీలు నిలిచిపోవడంతో రేషన్ దుకాణాలకు బియ్యం చేరడం ఆలస్యమవుతోంది. స్టాక్ పాయింట్లలో కాకుండా దుకాణాల వద్ద క్యూఆర్ కోడ్ అమలు చేస్తే హమాలీలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు పేదలకు సకాలంలో బియ్యం అందుతుంది. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలి అని కోరారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖకు నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు**





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ పాలకసమితి పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, నూతన కార్యవర్గ ఎన్నికలు వార్షిక సర్వసభ్య సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ 29న కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో ఎన్నికల అధికారి జి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. నూతన కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నిక కావడానికి నాలుగు ప్యానెల్ల నుంచి మొత్తం 44 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మానవతా సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్లో సేవాభావానికే ప్రాధాన్యం ఉండాలని, ఎన్నికలు వివాదాలకు దారితీయకుండా ఏకాభిప్రాయంతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖతో పాటు జిల్లా కలెక్టర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఓ. ఆనంద్, సూచించారు. ఈ మేరకు అన్ని ప్యానెల్ల ప్రతినిధులతో రెండు దఫాలుగా సమావేశాలు నిర్వహించి, పరస్పర అవగాహనతో 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అనంతరం సభ్యులలో ముగ్గురిని చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్లుగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, అధికారికంగా ధృవీకరించారు. నూతన కార్యవర్గంలో డా గజ్జల లక్ష్మణ ప్రసాద్ చైర్మన్గా, ప్రొఫెసర్ డా. గీతా బాల వైస్ చైర్మన్గా, సుంకర రమేష్ ట్రెజరర్గా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డా. కె. లక్ష్మీనారాయణ, ఎం.జి. ఎరన్న, డా ఓ మనోరంజన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, భిసతి భరత్, దాసరి భరత్ కుమార్, వి.కె. శ్రీవాణి, విష్ణుప్రియ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఓ. ఆనంద్ ని వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ, వైద్య, విద్య, వ్యాపార, సామాజిక సేవ తదితర విభిన్న రంగాలకు చెందిన అనుభవజ్ఞులు ఒకే వేదికపై కలసి సమర్థవంతమైన కార్యవర్గంగా ఏర్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. సభ్యులందరూ సమిష్టి భావంతో పనిచేస్తూ రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. అదేవిధంగా, ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న “చేయూత” ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచిస్తూ, వీలు చూసుకుని త్వరలోనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ కార్యాలయాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, జిల్లా పరిపాలన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రక్తదానం, ప్రథమ చికిత్స శిక్షణ, విపత్తు నిర్వహణ, ఆరోగ్య సేవలు, యువజన సేవా కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాలు మరియు ఇతర మానవతా సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## పట్టు రైతుల సమస్యలపై పోరాటమే పరిష్కారం

- బకాయిల విడుదల, మార్కెట్ భవన నిధుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- పట్టు రైతుల సంఘం సర్వసభ్య సమావేశంలో నాయకుల పిలుపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టు రైతులకు గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రాష్ట్ర వాటా ఇన్సెంటివ్ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని పట్టు రైతుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి వినతులు, విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో ఇకపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బుధవారం హిందూపురం పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ ప్రాంగణంలో పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి హరి, జిల్లా అధ్యక్షులు పెద్దన్న, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పట్టు రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన రాష్ట్ర వాటా ఇన్సెంటివ్ సబ్సిడీ సుమారు రూ.80 కోట్లు గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండడం అత్యంత బాధాకరమన్నారు. ఈ బకాయిలు అందక వేలాది మంది పట్టు రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి వ్యయాలు భారీగా పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందక రైతులు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించి పెండింగ్ బకాయిల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ భవన నిర్మాణానికి విడుదల కావాల్సిన రూ.4 కోట్ల నిధులు ఇప్పటికీ మంజూరు కాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. మార్కెట్లో మౌలిక వసతులు లేకపోవడంతో పట్టు గూళ్ల కొనుగోలు, విక్రయాలు సక్రమంగా సాగడం లేదన్నారు. మార్కెట్ భవనం నిర్మాణం పూర్తయితే రైతులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు వ్యాపార లావాదేవీలు కూడా పారదర్శకంగా సాగుతాయని అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలపై ఎన్నిసార్లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో రైతుల హక్కుల సాధన కోసం ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ నెల 15న హిందూపురం పర్యటనకు రానున్నారని, ఆ సమయంలో రైతుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆందోళనను విరమించుకున్నామని వివరించారు. ఒకవేళ హామీలు అమలు కాకపోతే మరింత ఉధృతంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, పట్టు రైతు సంఘం ఉమ్మడి జిల్లా నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు రాజప్ప, నరసింహులు, రొద్దం ఫకృద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల పట్టు రైతు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పట్టు రైతులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటల సాగుపై అవగాహన

**- ఎల్‌నినో ప్రభావం, ఈ-పంట నమోదు, పంటల బీమాపై సూచనలు- మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్ సందర్భంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరి పంటలో ఎదురయ్యే సమస్యలు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. వరి సాగులో జింక్ సల్ఫేట్ వినియోగం, చౌడు భూముల్లో జిప్సం వినియోగం, కాండం తొలిచే పురుగు, ఆకుముడత నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించిన ఆయన, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పీఎంఎఫ్‌బీవై కింద పంటల బీమా నమోదు ఆగస్టు 15 వరకు కొనసాగుతుందని, ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట నమోదు, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రేషన్) నమోదు చేసుకోవాలని ఇ. బాల గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, సున్నా వడ్డీ పంట రుణాలు, పంట నష్టపరిహారం, కనీస మద్దతు ధర తదితర ప్రయోజనాలు పొందేందుకు ఈ నమోదులు తప్పనిసరి అని పేర్కొన్నారు. అనంతరం వరి పొలాలను సందర్శించి రైతులకు పంటల సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కుమ్మరాంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ వివరాల్లో తేడాలున్న 31,605 మందికి నోటీసులు

ప్రజాభూమి,పులివెందుల



2026 ఓటర్ల తుది జాబితా ప్రక్రియలో భాగంగా 2002 ఓటర్ జాబితాకు, 2025 ఓటర్ జాబితాకు మధ్య వ్యత్యాసాలున్న ఓటర్లకు నోటీసులు ఇవ్వనున్నట్లు ఆర్డీవో చిన్నయ్య తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనంలో ఆర్డీవో చిన్నయ్య అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలోన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తంలో 31,605 మంది ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు.వయస్సు,ఇంటి పేరు ,తల్లి ,తండ్రి పేరు,ఓటర్ కార్డులోని ఇతర వివరాలు లేని 31,605 మంది ఓటర్లకు ఏ ఆర్ ఓ ల ద్వారా నోటీసులు అందజేయనున్నామని ఆయన తెలిపారు. నోటీసులు అందిన సమయంలో సంబంధిత ఓటర్లు తప్పనిసరిగా హాజరై, తమ వివరాలకు తగిన ఆధారాలను సమర్పించాలని సూచించారు. సరైన ఆధారాలు సమర్పించని పక్షంలో ఓటర్ జాబితా నుండి పేరు తొలగింపు లేదా సవరణకు అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో నజీర్ అహ్మద్ ,కమీషనర్ తనుజ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదవాడి ఆరోగ్యానికి కొండంత భరోసా

**33 మందికి రూ.24.53 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



పేద ప్రజల ఆరోగ్య రక్షణకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదవాడికి కొండంత భరోసా అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు.పులివెందులలోని తన నివాసం లో మంగళవారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 33 మంది లబ్ధిదారులకు రూ.24.53 లక్షల ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఊహించని వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సల సమయంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు సకాలంలో వైద్య సాయం అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది అని స్పష్టం చేశారు.ప్రభుత్వ సాయంతో తమకు పెద్ద ఊరట లభించిందని లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల




మన దేశాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపిస్తూ వికసిత్ భారత్ లక్ష్యంగా గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ పాలన సాగిస్తున్నారు అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.మంగళవారం పులివెందుల బీజేపీ కార్యాలయంలోలి మండల అధ్యక్షుడు యంగోల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ రక్షణతో పాటు భారత సార్వభౌమాధికారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చిందని తెలిపారు. ప్రపంచ దేశాలకు మన దేశం విశ్వ గురువుగా నిలిచేందుకు ప్రధాని అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విద్యుత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్న తీరు అద్వితీయమని ప్రశంసించారు. రాష్ట్ర ప్రగతి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుచూపుతో కేంద్ర ప్రభుత్వంతో జతకట్టి పాలన సాగిస్తున్న తీరు హర్షణీయమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ విజయ లక్ష్మి, తిరుపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వాజపేయి, రాజశేఖర్, యుగంధర్, లక్ష్మయ్య, శివనారాయణ, జయకృష్ణ, మోహన్‌లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**- స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటిన విద్యార్థులు, యువకులు**

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 20 మంది విద్యార్థులు, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.ఆర్.ఎస్. గంగస్వామి, రిమ్స్ పీజీ వైద్యురాలు డాక్టర్ జెన్నిఫర్, మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి మహ్మద్ షాకీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక యూనిట్ రక్తదానం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రస్తుతం రక్త నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, గర్భిణీలు, తలసేమియా, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రమణి, కళాశాల అధ్యాపకులు, రిమ్స్ సిబ్బంది రేష్మా, పద్మజ, నరసింహ, ఈశ్వర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పథకాలే మాకు బలం...ప్రజల విశ్వాసమే మా నమ్మకం

**ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలంలోని యర్రబల్లి గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం -- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి - సంక్షేమం'ఇంటింటికి కార్యక్రమంలో బుధవారం పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, పులివెందుల మండల టిడిపి అధ్యక్షుడు మార్తల. జగన్ మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథకాలే మాకు బలమని, ప్రజల నమ్మకమే మా బలమన్నారు.రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు .ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందనిమద్దూరు. వెంకటరామిరెడ్డిఅన్నారు.ఈ కార్యక్రమంలో పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డి, ఎర్రబల్లి సొసైటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, యర్రబల్లి శేఖర్, జయరామిరెడ్డి, ఆలి బాబు, సంజీవులు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి

**ఉదయం 10 గంటలకే దుకాణాలు తెరవాలి**

**చర్యలు లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా హెచ్చరిక**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



వేంపల్లెలో మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తెల్లవారు జామునే తెరుస్తున్నప్పటికీ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి ఆరోపించారు.బుధవారం వేంపల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు ఉదయం 10 గంటలకు తెరిచి రాత్రి 10 గంటలకు మూసివేయాల్సి ఉండగా, వేంపల్లెలో ఆ నిబంధనలు అమలు కావడం లేదన్నారు. తెల్లవారు జామున 5 గంటల నుంచే మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్, పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవహరించడం గర్హనీయమన్నా రు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో దుకాణాల యాజమాన్యాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దీంతో మద్యానికి బానిసైన పలువురు కూలీలు పనులకు వెళ్లకుండా ఉదయాన్నే మద్యం సేవించి రోడ్లపై పడిపోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం దుకాణాలను ఉదయం 10 గంటలకే తెరవాలని, తెల్లవారు జామున అక్రమంగా తెరిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా మద్యం దుకాణాల ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## భాగవత సప్తాహానికి ముఖ్య అతిథిగా తులసి రెడ్డికి ఆహ్వానం

ప్రజాభూమి, వేంపల్లె




తొండూరు మండలం మడూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఆగస్టు 16 నుంచి 22 వరకు భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞం నిర్వహించనున్నారు. సప్తాహ ప్రారంభోత్సవమైన ఆగస్టు 16న ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మడూరు గ్రామానికి చెందిన భాగవతులు పెద్దరామయ్య, విజయశంకర్ బుధవారం కలిసి ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని తులసి రెడ్డి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: సీఎం చంద్రబాబు

ప్రజాభూమి, పులివెందుల

గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో రాష్ట్రంలోని 13 జిల్లాల గ్రంథాలయ సంస్థల చైర్మన్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా గ్రంథాలయాల ప్రాధాన్యత, వాటి గొప్పతనాన్ని ప్రజల్లోకి మరింత ప్రభావవంతంగా తీసుకెళ్లాల్సిన అవసరాన్ని చైర్మన్లకు సీఎం సూచించారు.చదవడం అలవాటును పెంపొందించడం ద్వారా యువతలో జ్ఞానాన్ని పెంచడానికి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంద ని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చైర్మన్లు సీఎం కు వినతి పత్రాన్ని అందజేశారు. అందులో గ్రంథాలయాలకు రావాల్సిన సెస్ నిధులు సకాలంలో విడుదల చేయాలని,గ్రంథాలయాలకు అవసరమైన ఔట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ చేయాలనికోరారు. వారి వినతులపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను తీవ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.సీఎం స్పందన పట్ల 13 జిల్లాల చైర్మన్లు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్వచ్ఛతకు ప్రాధాన్యం..

**దుకాణాల వద్ద అపరిశుభ్రత ఉంటే చర్యలు: డిప్యూటీ ఎంపీడీవో**



ప్రజాభూమి, సిద్ధవటం: స్వచ్ఛతే లక్ష్యంగా సిద్ధవటం మండల కేంద్రంలోని ఎగువపేటలో పురాతన కోటకు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను హరిత రాయబారుల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ, పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాల యజమానులు తమ దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని సూచించారు. దుకాణాల వద్ద చెత్త పేరుకుపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామానికి ప్రతిరోజూ వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు. విద్యుత్, తాగునీటి వంటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకోబ్, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై విజిలెన్స్ దాడులు.. - రెండు ట్రాక్టర్లు స్వాధీనం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం పెన్నా నది పరిసరాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను కడప మైన్స్ అండ్ జియాలజీ విజిలెన్స్ స్క్వాడ్ బుధవారం స్వాధీనం చేసుకుంది. అనంతరం ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు ఆగస్టు నెలాఖరు వరకు పెన్నా నదిలో ఎలాంటి ఇసుక తవ్వకాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు లేదా రవాణా చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడవద్దని అధికారులు సూచించారు.

## రోడ్డు ప్రమాదం చూసి మహిళ స్పృహ తప్పి కుప్పకూలింది..

**- హుటాహుటిన కడప రిమ్స్‌కు తరలింపు**



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై మిట్టపల్లి గ్రామ సమీపంలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనను చూసి ఓ మహిళ స్పృహ తప్పి రోడ్డుపై కుప్పకూలింది. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌లో ఆమెను మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. ఒంటిమిట్ట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాయుడు, పాలమ్మ దంపతులు ద్విచక్ర వాహనంపై కడపకు వెళ్తుండగా, ఎదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనను ప్రత్యక్షంగా చూశారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన పాలమ్మ ఒక్కసారిగా స్పృహ తప్పి హైవేపై పడిపోయింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా, ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

## వీధి దీపాల సమస్య పరిష్కరించిన మాజీ కౌన్సిలర్ కోడి రమణ

ప్రజాభూమి,పులివెందుల



ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందించే మాజీ కౌన్సిలర్ కోడి రమణ మరోసారి తన సేవా తత్పరతను చాటుకున్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎస్బీఐ కాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా దొంగతనాలు, ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నామని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో స్థానికులు ఈ సమస్యను మాజీ కౌన్సిలర్ కోడి రమణ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి, మున్సిపల్ సిబ్బంది సహాయంతో వెలగని వీధి దీపాలను రిపేర్ చేయించారు. ప్రస్తుతం కాలనీ మొత్తం వెలుగులతో నిండడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ "మేము ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగాం. కానీ కోడి రమణ వెంటనే స్పందించి సమస్య పరిష్కరించారు. సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి -- కూటమి ప్రభుత్వ లక్ష్యం: బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ను ప్రజలకు వివరించేందుకు ఇంటింటికీ తెలుగుదేశం - డోర్ టు డోర్ కార్యక్రమా న్ని నిర్వహించినట్లు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ (మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి) బీటెక్ రవి తెలిపారు.మంగళవారం పులివెందుల మున్సిపాలిటీలోని కొత్త బస్టాండ్ వెనుక ఉన్న కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీటెక్ రవి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా కలిసి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అదే సమయంలో ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి అందేలా కృషి చేస్తాం అని బీటెక్ రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, హజ్ ఉ ఉర్దు అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పుష్పనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 06 ఆగష్టు 2026


## విజేతగా నిలిచిన లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అల్లూరి ఆదిశేషారెడ్డి మెమోరియల్ ట్రోఫీ విజేత లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ జూలై 30వ తారీకు నుంచి ఆరు రోజులపాటు నిర్వహించిన అంతర్ పాఠశాల క్రికెట్ పోటీలలో మొత్తం 20 జట్లు పాల్గొనగా ఆ జట్లలోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ బాయ్స్ పాఠశాల ఫైనల్స్లు చేరుకోగా ఈ ఫైనల్స్ లో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది మొదట బ్యాటింగ్ చేపట్టిన జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నిర్ణయత 15 ఓవర్లలో 70 పరుగులు మాత్రమే చేసి ఎనిమిది వికెట్లు కోల్పోయింది అనంతరం బ్యాటింగ్ చేపట్టిన లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ జట్టు కేవలం 11 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఈ టోర్నమెంట్లో బెస్ట్ బ్యాట్స్మెన్ గా దినేష్ 154 పరుగులు చేశారు కాకుండా బెస్ట్ బౌలర్గా నబీల్ 10 వికెట్లు తీసుకొని బెస్ట్ బౌలర్గా నిలిచారు అలాగే రోహిత్ అను క్రీడాకారుడు ఎనిమిది వికెట్లు తీసుకోవడమే కాకుండా 111 రన్స్ చేసి బెస్ట్ ఆల్రౌండర్ గా నిలిచారు.బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ శ్రీ పై మల్లికార్జున రావు గారు మాట్లాడుతూ ఈ రోజుల్లో క్రీడల పట్ల ఆసక్తి ఎంతో పెరిగిందని మా రోజుల్లో క్రీడల పట్ల ఇంత అవగాహన ఉండేది కాదని ఈ తరం యువకులకు క్రీడల్లో ఒక గొప్ప అవకాశం అని క్రీడల వల్ల వెలుపోవటం వలన తట్టుకునేటువంటి శక్తి కలుగుతుందని ఈ క్రీడా కార్యక్రమాలను 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అల్లూరి శేషారెడ్డి రోటరీ స్పోర్ట్స్ ట్రస్ట్ కు మరియు రోటరీ క్లబ్ వారికి మరియు గూడూరు క్రికెట్ క్లబ్ హరిచంద్ర రెడ్డి క్రికెట్ క్లబ్ సత్యనారాయణ రెడ్డి క్రికెట్ క్లబ్. అందరికీ తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు నందిమండలం బాలకృష్ణ రాజు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎన్ మస్తానయ్య గూడూరు క్రికెట్ క్లబ్ అధ్యక్షులు కొనడల మునిగిరేష్ రోటరీ క్లబ్ సెక్రటరీ కొసరాజు నాగ సునీల్ కుమార్ ఏపీఎస్ సబ్ సెంటర్ కోచ్ కుమార్ మరియు రోటరీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్సి నాగేంద్రప్రసాద్, బి వి శ్రీధర్ రెడ్డి పి హరిప్రసాద్, కోశాధికారి తాతంకి వెంకట సురేష్ బాబు పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ బొల్లు రాంప్రసాద్ ఎన్ మనోహర్ నాయుడు పి ప్రసాద్ నాయుడు ఎం జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకి పట్టడం వలన తల్లి బిడ్డ అనుసంధానం ఏర్పడుతుంది



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. ఏర్పేడు మండలం అంజిమేడు అంగన్వాడి కేంద్రంలో రేణిగుంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థమండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ తల్లులు అందరూ తల్లిపాలు ఇవ్వడంలో ఎలాంటి అపోహలు వద్దని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకుని ఎదుగుదలకు తోడ్పడుతుందని కనుక బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తో పాటు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు గుడ్లు విరివిగా తీసుకోవాలని తెలిపారు ఏఎన్ఎం జ్యోతి రాణి మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలల వరకు పాలు క్రమం తప్పకుండా రోజుకు ఎక్కువసార్లు ఇవ్వాలని ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరం వరకు పాలతో పాటు సమీకృత ఆహారం ఇవ్వాలని గర్భిణీ స్త్రీలు బాలింతలు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పిల్లలకు కూడా క్రమం తప్పక టీకాలు వేయించాలని తెలిపారు అంగనవాడి వర్కర్ స్వర్ణలత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి గర్భిణీ స్త్రీలు తప్పకుండా హాజరై ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలు ,ఆశ వర్కర్లు, ఎం ఎల్ హెచ్ పి ప్రగతి సంస్థ సి ఓ మురగయ్య పాల్గొన్నారు .అనంతరం తల్లిపాల వారోత్సవాలపై బ్యానర్లు పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

## షిరిడిలో సాయినాథునికి నృత్య నీరాజనం




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, గూడూరు శ్రీ సాయి నృత్య బృంద అకాడమీ ఆధ్వర్యంలో షిరిడి శ్రీ సాయిబాబా సంస్థాన్ లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం భక్తి పారవశ్యాన్ని నింపింది. నాట్యాచారిణి పి. శైలజ కుమారి శిక్షణలో చిన్నారులు భరతనాట్యం, భక్తి నృత్యాలను ప్రదర్శిస్తూ సాయినాథునికి నృత్య నీరాజనం సమర్పించారు.షిరిడి సాయి సంస్థాన్ వారి ఆహ్వానం, సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అకాడమీకి చెందిన విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో ఆహ్లాదకరమైన నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు. సాయిబాబాపై భక్తి, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల హావభావాలు, లయబద్ధమైన అడుగులు, భావప్రకటనలకు ప్రేక్షకులు కరతాళధ్వనులతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాట్యాచారిణి పి. శైలజ కుమారి మాట్లాడుతూ, షిరిడి వంటి పవిత్ర క్షేత్రంలో తమ అకాడమీ విద్యార్థులకు ప్రదర్శన చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. చిన్నారుల్లో కళాప్రతిభను ప్రోత్సహిస్తూ, భరతనాట్యం ద్వారా భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు చేరవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన షిరిడి సాయి సంస్థాన్ పాలకవర్గం, అధికారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాయినాథుని ఆశీస్సులతో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా మరింత కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసారం గోపాల్ మాదిగ ఆధ్వర్యాం లో ఎస్సీ స్మశాన వాటికను పరిశుభ్రం



ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట). నాయుడుపేట పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కాలేజీకి దగ్గర ఉన్న ఎస్సీ స్మశాన వాటికలో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసారం గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో నేడు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో పెరిగిన ముళ్లు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని మాసారం గోపాల్ మాదిగ పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ స్మశాన వాటికలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న కొండయ్య మాదిగ, నొక్కిన బోయిన నాగరాజు, మాదిగ ఏసూరు చెంచయ్య మాదిగ, తడుకు చందు మాదిగ, మాదర్ మాదిగ, సాయి ప్రదీప్ మాదిగ. మరియు ఎస్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ,,బివారోత్సవాల అవగాహన.



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట. తల్లి పాలే శిశువుకు సంపూర్ణ రక్షణ -- తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు తూకివాకం గ్రామంలోని ఎస్.ఆర్. పట్టెడ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ,పుట్టిన గంటలోపే శిశువుకు తల్లి పాలు పట్టించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,నీరు లేదా ఇతర ఆహారం అవసరం లేదని వివరించారు.ఆరు నెలల తర్వాత పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లి పాలను కొనసాగించాలని సూచించారు.తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచి వివిధ అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు.అలాగే తల్లులకు కూడా తల్లి పాలివ్వడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్థులతో కలిసి తల్లి పాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీలో తెలియజేశారు. విద్యార్థులు తల్లి పాలపై సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సబ్యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య, అంగన్వాడీ సిబ్బంది శంకరమ్మ,హెల్పర్,ఆశా కార్యకర్త గీతాంజలి,గ్రామ ప్రజలు,తల్లులు, బాలింతలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. తల్లి పాలతోనే ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

## సివిల్ కేసుల్లో పోలీస్ అధికారులు తల దూర్చవద్దు.

### -క్రైమ్ సమావేశంలో జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు..



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు. సివిల్ కేసులకు సంబంధించి పోలీస్ అధికారులు కానీ పోలీసు సిబ్బంది గానీ తల దూర్చవద్దని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశించారు. మంగళవారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్లో డి.ఎస్.పి బివి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయుడుపేట, శ్రీసిటీ,పుత్తూరు డివిజన్లకు సంబంధించిన పోలీస్ అధికారులతో క్రైమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం ఉండకూడదు అన్నారు. పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా నేరాలను తగ్గించాలన్నారు.దీంతోపాటు నేర ప్రేరేపిత వారిపై కూడా ఓ కన్నేసి ఉంచాలన్నారు.మహిళలకు సంబంధించిన కేసుల విషయంలో పూర్వాపరాలను పరిశీలించిన తర్వాతనే చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాలు చోటుచేసుకోకుండా దీనిపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాలపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించాల్సి ఉందన్నారు.పోలీసు అధికారులు కానీ పోలీసు సిబ్బంది గానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా కానీ జోక్యం ఉండరాదు అన్నారు.గంజాయి సమూలంగా నిర్మూలించడానికి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇట్లు పంపిణీ చేసి పరీక్షల్లో నిర్వహిస్తున్నామన్నారు. అయితే గంజాయికి యువత బానిస కావడమే కాక వాటి రవాణా,విక్రయానికి కూడా దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు.దీనిపై విస్తృతంగా ఎప్పటికప్పుడు లేబర్ ఏరియాలో కూడా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు.దీంతోపాటు గ్యాంబ్లింగ్ చోట్ చేసుకోకుండా నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల పోలీసులు కానీ పోలీసు అధికారులు కానీ గౌరవప్రదంగా పలకరించడమే గాక న్యాయం జరిగేటట్లు చూడాలన్నారు. ఒకపక్క శాంతి భద్రతలను పరిరక్షించడంలో కీలకపాత్ర వహిస్తూ పోలీస్ స్టేషన్ మెట్లెక్కే ప్రతి ఫిర్యాదుదారులకు సముచిత న్యాయం జరిగేలా పోలీసు వ్యవహరించాలన్నారు.స్థానిక అవసరాలు తప్ప ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక,గ్రావెల్ అక్రమంగా తరలించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా కూడా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ కి వెళ్తే న్యాయం జరుగుతుందన్న భరోసా ఫిర్యాదుదారులకు కలిగేటట్టు చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు రవిమనోహర్ఆచారి, శ్రీనివాసులు,శ్రీసిటీ డిఎస్పి బివి శ్రీనివాసులు,పుత్తూరు డిఎస్పి రవికుమార్, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు,సత్యవేడు సీఐ మురళి నాయుడు,ఎస్సై సాయినాథ్ చౌదరి, పలువురు సిఐలు,ఇతర పోలీస్ అధికారులు చర్చలు పాల్గొన్నారు.

## ఈవో అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసిన శివాలయం చైర్మన్

### -శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం దుకాణాల్లో జరిగిన అవినీతిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

### - ఈవో అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టిన అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు గూడూరు పట్టణం పరిసర ప్రాంతాల్లో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలకు ఈవో గా ముసునూరి రవికృష్ణ వ్యవహరిస్తున్నారు. ఈవో అవినీతి అక్రమాలపై గూడూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ మూలస్థానేశ్వర స్వామి శివాలయం చైర్మన్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి గూడూరు టౌన్ మండల అధ్యక్షులు కే దయాకర్ రావు కలిసి ఈవో రవి కృష్ణ అవినీతి అక్రమాలపై గత నెలలో జిల్లా కలెక్టర్ కి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. పిజిఆర్ఎస్ లో ఆలయ ఈవో ముసునూరి రవికృష్ణ అకౌంట్ నిర్వహణకు సంబంధించిన అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆలయ ఆదాయం, వ్యయాలకు సంబంధించిన లెక్కల్లో పారదర్శకత లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆలయ ఖాతాల నిర్వహణ, బ్యాంకు లావాదేవీలు, నగదు జమ, ఖర్చుల వివరాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పి జి ఆర్ ఎస్ ఫిర్యాదు ఆధారంగా మంగళవారం దేవాదాయ అసస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా శ్రీ శ్రీ మూలస్థానేశ్వర స్వామి శివాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏడు నెలలుగా ఆలయ పూజారికి జీతాలు ఇవ్వడం లేదని, సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని లిఖిత రూపంగా ఫిర్యాదు చేశారు. అదేవిధంగా శ్రీ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజు స్వామి దేవస్థానం దుకాణాలకు సంబంధించి జరిగిన అవినీతి ఆరోపణలపై గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో ఉద్దేశించి విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తానని ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డిని వివరణ కోరగా గూడూరు పట్టణంలోని శ్రీ శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఈవో రవి కృష్ణ పై ఇచ్చిన ఫిర్యాదు, అదే రకంగా పలు దేవాలయాల్లో జరిగిన అవినీతి ఆరోపణ లపై వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టామని నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులు పంపిస్తానని తెలిపారు.

## రామగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో వైభవ్వేతంగా ఆడికృతిక మహోత్సవాలు

### -రెండో రోజు ఉత్సవమూర్తులకు ఘనంగా భరణి అభిషేకాలు,



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు. సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం రామగిరిలో కొండపై కొలువుతీరిన శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయ ఆడికృతిక మహోత్సవాలు వైభవ్వేతంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా రెండో రోజు బుధవారం వల్లిదేవసమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చక బృందం ఘనంగా భరణి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సుబ్రహ్మణ్యంనాయుడు ఆధ్వర్యంలో కార్యనిర్వాణాధికారి హేమచంద్రరావు పర్యవేక్షణలో జరిగిన భరణి అభిషేకాలకు సత్యవేడు మండలం దాసు కుప్పం గ్రామానికి చెందిన సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.బాలాజీ రెడ్డి తండ్రి దివంగత మునస్వామి రెడ్డి జ్ఞాపకం ప్రతి ఏడాది ఆడికృతిక భరణి అభిషేకాలకు ఉభయదాలుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాలీశ్వరస్వామి ఆలయంలో శ్రీవల్లిదేవ సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవమూర్తులను పీఠంపై ప్రతిష్టించి అర్చకులు భరణి అభిషేకాలు జరిపారు. ఈ క్రమంలో ఉత్సవమూర్తులకు జలాభిషేకం,పాలు, పెరుగు,నెయ్యి, తేనె,పంచదార వంటి పంచామృతాలతో, పసుపు కుంకుమ చందన జలాలతో సుగంధ ద్రవ్యాలను సమర్పిస్తూ అభిషేకం జరిపారు.అంతకుముందు సంకల్పం చేయడం జరిగింది. తదనంతరం అభిషేకం పూర్తి కాగానే స్వామివారికి వస్త్రాన్ని తొడిగి గంధం,కుంకుమ,పూలతో అలంకరించిన తర్వాత ధూప దీప నైవేద్యాలు సమర్పించి మహా హారతి ఇచ్చారు.ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఈవో హేమచంద్రరావు ఉభయదారులుగా వ్యవహరించిన ఏవీఎం బాలాజీ రెడ్డికి కండువా కప్పి పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు.ఉదయం 9 గంటలకు ప్రారంభమైన భరణి అభిషేకాలు మధ్యాహ్నం 11 గంటల వరకు కొనసాగింది. కాగా భరణి అభిషేకాల్లో భాగంగా రాత్రి 7 గంటల నుంచి 8-00 వరకు భరణి తెప్పోత్సవాలు నిర్వహించనున్నారు. భరణి అభిషేకాలను పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తు ఆలయాన్ని సందర్శించి శ్రీసుబ్రమణ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు కాలభైరవస్వామివారిని, శ్రీ వాలీశ్వరస్వామి వార్లను కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవాలేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కేవిల్ వెంకటేశులు,సభ్యులు కృష్ణన్,సుధాకర్,సుమతి భక్తులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించడమే లక్ష్యం

### అవిలాలలో నిర్మాణంలో ఉన్న తిరువతి పార్లమెంట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన డాక్టర్ పనబాక లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుపతి నియోజకవర్గంలోని అవిలాల వద్ద నిర్మాణంలో ఉన్న తిరుపతి పార్లమెంట్ కార్యాలయ భవనం పనులను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు డాక్టర్ పనబాక లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించి, పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం డాక్టర్ పనబాక లక్ష్మి మాట్లాడుతూ, పార్టీ బలోపేతంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో తిరుపతి పార్లమెంట్ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఒకే వేదికపై సేవలు అందించే కేంద్రంగా ఈ కార్యాలయం నిలవనున్నదని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల సమన్వయం, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే శాశ్వత కేంద్రంగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణ పనులను అత్యున్నత నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి జేబీ శ్రీనివాస్, తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో విజయవంతమైన ఏబీవీపీ కళాశాలల బంద్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,800 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిన బంద్ గూడూరులో విజయవంతమైంది. పలు ప్రైవేట్ కళాశాలలు ముందుగానే బంద్ ప్రకటించాయి. ప్రభుత్వ కళాశాలలు మరియు ఎయిడెడ్ కళాశాలలు విద్యార్థి సంఘ నాయకులు వెళ్లి యాజమాన్యాన్ని కోరగా వారు కూడా బంద్ కు సహకరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ గూడూరు నగర కార్యదర్శి శివ చరణ్ మాట్లాడుతూ " ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల కాలం పూర్తవుతున్న ఇంకా 6,800 కోట్ల కళాశాల విద్యార్థులకు సంబంధించిన బకాయిలను విడుదల చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు. అలాగే జీవో నెంబర్ 77ను రద్దు చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని కోరారు. ఇలా పలు రకాల సమస్యలైన జూనియర్ కళాశాల నందు మౌలిక వసతులు కల్పించాలని మరియు కార్పొరేట్ విద్యా మాఫియా నుండి బంద్ నిర్వహించడం జరిగింది అన్నారు. అనంతరం విద్యార్థి సంఘ నాయకులందరూ వివిధ కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు సామంత్, హేమంత్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# తనపల్లి శ్రీ బాలజ్ఞాన దండాయుధపాణి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బాలజ్ఞాన దండాయుధపాణి సుబ్రమణ్యస్వామివారి ఆడి కృతిక మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజైన ధ్వజారోహణం సందర్భంగా తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ఆలయ అర్చకులు, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ధ్వజారోహణ ఘట్టాన్ని పురస్కరించుకుని ఆకాశాన్ని తాకేలా బాణాసంచా కాల్చి, మంగళ వాయిద్యాల నడుమ ఆలయంలోకి ఆహ్వానించారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి, శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ బాలజ్ఞాన దండాయుధపాణి సుబ్రమణ్యస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గంతో పాటు తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే ఆడి కృతిక వేడుకలను గ్రామస్తులంతా ఐక్యమత్యంతో, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆలయ నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ రెడ్డి, తనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, కుట్రపాకం గ్రామ కమిటీ అధ్యక్షుడు భారత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాల రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, చెంచురెడ్డి, సుజన్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి గౌరవం దక్కాలి -- ఆగస్టు 9ను పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలి: జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ కాంగ్రెస్ వినతి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీని తిరుపతి జిల్లాలో పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలని కోరుతూ తిరుపతి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ జిల్లా చైర్మన్ కె. జ్యోతిశ్వర్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీ సమాజం యొక్క చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, జీవన విధానం, రాజ్యాంగబద్ధమైన హక్కులను గౌరవించే అత్యంత ప్రాముఖ్యత కలిగిన



సందర్భంగా పేర్కొన్నారు. అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ చైర్మన్ డాక్టర్ విక్రాంత్ భూరియా, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రీమాల నవభారత్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్న కార్యక్రమంలో భాగంగానే తిరుపతి జిల్లాలో కూడా ఈ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఆగస్ట 9ను పబ్లిక్ హాలిడేగా ప్రకటించడం ద్వారా ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలందరూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనే అవకాశం లభిస్తుందని, తద్వారా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, రాజ్యాంగ హక్కులపై సమాజంలో మరింత అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని, జిల్లా కలెక్టర్ ఈ వినతిని సానుకూలంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సిఫార్సులు చేసి, తిరుపతి జిల్లాలో ఆగస్టు 9ను పబ్లిక్ హాలిడేగా ప్రకటించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనరసింహులు, ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఫోటో క్యాప్షన్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9ను పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న తిరుపతి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ జిల్లా చైర్మన్ కె. జ్యోతిశ్వర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనరసింహులు, ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర ప్రతినిధులు.

# అంతర్గత రోడ్ల నిర్మాణం కు ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగరంలో అంతర్గత రోడ్ల నిర్మాణం కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వాహనదారులు, పాదచారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ ప్రయాణాన్ని సాఫీగా సాగేలా చూస్తున్నట్లు ఆయన చెప్పారు. నగరంలో కోటి రెండు లక్షల ఎనభై వేలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. పెద్దకాపు లే అవుట్ లో 47.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ప్రారంభించారు. అలాగే లక్ష్మీపురం సర్కిల్ లో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాయల్ నగర్ లో



25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. కొత్తగా రోడ్లు వేయడంతో పాటు గుంతలు లేకుండా రోడ్లు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపా రు. ఎన్డీఏ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ప్రజ అవసరాలకు అనుగు ణంగా రోడ్లు ప్రాధా న్యత క్రమంలో వేస్తున్నట్లు ఆయన చెప్పారు. రోడ్ల నిర్మాణమే కాకుండా డ్రైన్ లీకేజీలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలిపేందుకు మూడు షిఫ్ట్ లలో కార్మికులు పని చేసేలా చూడటమే కాకుండా యంత్రాలను పెంచనున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని సీఎం చంద్రబా బు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎస్.కే.బాబు,అన్నా అనిత, టిడిపి అధ్యక్షులు జె బి శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ.లు రాజు, మహేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమం- ప్రతి గ్రామానికీ అభివృద్ధి:

**-అమ్మపాలెంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమం,**

**-అభివృద్ధి కార్యక్రమాల వివరాలు వెల్లడించిన ఎన్డీఏ కూటమి నాయకులు**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

ప్రతి ఇంటికీ సంక్షేమం, ప్రతి గ్రామానికీ అభివృద్ధి, ప్రతి కుటుంబానికీ భరోసా, ప్రతి యువతకు అవకాశాలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి తమ బాధ్యత కాగా సంక్షేమం తమ సంకల్పమని, ప్రజా సేవే తమ ధ్యేయమని ఎన్డీఏ కూటమి నాయకులు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని అమ్మపాలెం



గ్రామంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలిసి నిర్వహించిన "ఇంటింటికీ కూటమి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 2024 జూన్ 12న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు అమ్మపాలెం గ్రామానికి సుమారు రూ.7.84 కోట్లకు పైగా సంక్షేమ ఫలాలు అందించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అందించిన పింఛన్లు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయగా, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరలక్ష్మీ వ్రతానికి తిరుచానూరులో విస్తృత ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు**

**వేయాలి : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 21న జరగనున్న పవిత్ర శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవం సందర్భంగా పాల్గొనే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు.



బుధవారం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అధికారులు, అర్చకులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ, సక్రమమైన క్యూ లైన్లు, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వ్రతంలో పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, వ్రతం నిర్వహించే ఆస్థాన మండపాన్ని సుందరమైన పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించి, మహోత్సవానికి తగిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం చైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

గూడూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అశోక్ నగర్ సెక్టార్ లోని సాదుపేట , నాలాజ లమ్మ వీధి, అంగన్వాడీ కేంద్రాలలో సీ డి పి ఒ షేక్ మెహబూబీ ఆదేశాల మేరకు సూపర్ వై జర్ సుజన తల్లి పాలు వారోత్స వాలు కార్యక్రమం లో తల్లి పాలు ప్రాము ఖ్యత మరియు ప్రయోజనాలు గురించి గర్భవతులకు, బాలింతలకు తల్లి పాలు వలన కలిగే ప్రయోజనాలు అదే విధంగా పుట్టిన గంట లోపు తల్లి పాలను ఇవ్వాలి. బిడ్డ కు 6నెలలు వచ్చేవరకు తల్లి పాలు మాత్రమే



ఇవ్వాలి చక్కర నీళ్లు గానీ పండ్ల రసాలు గానీ ఏ ఇతర పదార్ధాలు గాని ఇవ్వకూడదు. తల్లి పాలు మాత్రమే బిడ్డ కు అధిక వ్యాధి నిరోధక టీకా. తల్లి ఉద్యోగానికి వెళ్ళిన తల్లి పాలు ఇవ్వచ్చు. తల్లి పాలను శుభ్రమైన మూత ఉన్న పాత్ర లో నిల్వ చేసి వాటిని ఫ్రిజ్ లో ఉంచి 24 గంటల్లో ఉ పయోగించవచ్చు. అంతే కాకుండా 6నెలల నుండి 2 సం నిండే వరకు తల్లి పాలు తో పాటు అదనపు ఆహారం కూడా ఇవ్వాలి. అని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు ,మెటిజన్, లక్ష్మీ, ఆశ లు, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రకృతి / సేంద్రీయ వ్యవసాయం... రైతుకు వరం, ప్రకృతికి రక్షణ: దండి నరేంద్ర


**భూసార పునరుద్ధరణ - రైతు అభ్యున్నతి - పర్యావరణ పరిరక్షణ**

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి మండల ప్రకృతి వ్యవసాయ విభాగం ఇన్‌చార్జ్ దర్శి ప్రసాద్ మరియు గంగలపూడి సిపిఆర్ స్వామి తో సహజ వ్యవసాయంపై అత్యంత ప్రయోజనకరమైన, లోతైన చర్చ జరిపే అవకాశం లభించింది.

ప్రధాన చర్చాంశాలు:

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన సీడ్ బాల్స్ కార్యక్రమం -- పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారాన్ని పెంపొందించే వినూత్న కార్యక్రమం. బహుళ విత్తన సంచుల మల్టీ సీడ్ బ్యాగ్స్ విధానం -- నేలలో పోషక విలువలను పెంచే సమర్థవంతమైన పద్ధతి. అజోలా పెంపకంతో కలుపు నివారణ మరియు భూమిలో తేమను ఎక్కువ రోజుల పాటు నిల్వ వుంచుట , వరకాయ, బీన్స్, పూల పంటలు, వంటి వాణిజ్య పంటల్లో సహజ వ్యవసాయ విధానాలు, విత్తనాలపై ప్రభుత్వ సబ్సిడీలు.నీమాస్త్రం, ఘన ఓ ద్రవ జీవామృతం



వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ఉత్తమ వ్యవసాయ పద్ధతులు. ఈ చర్చ రైతుల ఆదాయ వృద్ధి, భూసార పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి, పర్యావరణ సంరక్షణకు ఎంతో దోహదపడుతుందనే విశ్వాసం కలిగించింది. ఈ అవగాహనను శ్రీకాళహస్తి నియోజకవర్గం అంతటా విస్తరించే లక్ష్యంతో త్వరలో ప్రభుత్వ అధికారుల సమన్వయంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నాము.

**రైతు సోదరులందరికీ నా హృదయపూర్వక విజ్ఞప్తి**

సహజ / సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయండి. ఇది భూసారాన్ని కాపాడుతుంది, రైతుకు మెరుగైన ధరను అందిస్తుంది, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తుంది, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తుంది, అలాగే మన పర్యావరణాన్ని భావితరాలకు సురక్షితంగా పరిరక్షిస్తుంది. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని సమన్వయం చేసిన జనసేన నాయకులు శశి కి నా కృతజ్ఞతలు.

# సీఎం చంద్రబాబు నాయుడు కలిసిన డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాంబర్ నందు రాష్ట్రంలోని వివిధ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లతో కలిసి న మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు డాక్టర్ రెడ్డివారి గురవారెడ్డి. ఆ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న గ్రంథాలయాలు కు సంబంధించిన చెక్ ద్వారా వచ్చే



నిధులను ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ తో తమరు గ్రంథా ఎకౌంట్లో జమ చేయాల్సిందిగా ఆదేశించారు మరి దాన్ని అమలు చేయాల్సిందిగా వినతి పత్రం అందించడం అదేవిధంగా గ్రంథాలయాల్లో ఉద్యోగుల కొరతతో చాలా దగ్గరలో ఇబ్బందికరంగా ఉంది జాబ్ క్యాలెండర్ ద్వారా మంత్రివర్యులు లోకేష్ మీ ఆధ్వర్యంలో 100 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు మిగిలిన వాటిని అవుట్ సోర్సింగ్ కింద భర్తీ చేసి గ్రంథాలయాన్ని నిరంతరం పాఠకులకు ప్రజలకుఅందుబాటులో ఉండే విధంగా కల్పించాలని మరొక వినతి పత్రాన్ని వారికి అందించడం భవనాల నిర్మాణం తదితర అంశాలపై వారితో సమగ్రంగా చర్చించి తమరి ఆధ్వర్యంలో మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో గ్రంథాలయాలకి పూర్వ వైభవం రావాలని ఈ ఆధునిక యుగములో డిజిటలైజేషన్ ద్వారా మెరుగైన సౌకర్యాలు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రివర్యులు పరిశీలించి అన్నిటిని ఆమోదిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం ముఖ్యమంత్రి శ్రీకాళహస్తిలో పార్టీ పరిస్థితులు సంబంధించిన వివరాలు నెల్లూరు అర్బన్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి మంత్రి నారాయణ గారి ఆధ్వర్యంలో నాయకుల పర్యవేక్షణలో డోర్ టు డోర్ కాంపెయిన్ పూర్తయిన విషయాన్ని నివేదిక రూపంలో అందజేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు పార్టీ అర్బన్ పరిశీలకులు డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి.

# కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా కూటమి ప్రభుత్వం

## లూకస్ లూథరన్ చర్చ్ నూతన భవన భూమిపూజలో ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి పాతపేటలోని లూకస్ లూథరన్ చర్చ్ నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్లు, లూకస్ లూథరన్ చర్చ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, చర్చ్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తి భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కుల, మత, పార్టీ భేదాలకు అతీతంగా ప్రతి వర్గం ప్రజల సంక్షేమం కోసం సమాన దృష్టితో పనిచేస్తోందని అన్నారు. ప్రతి మతాన్ని సమానంగా గౌరవించడం ప్రభుత్వ విధానమని, అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. లూకస్ లూథరన్ చర్చ్ నూతన భవనం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చర్చ్ నిర్మాణం త్వరితగతిన పూర్తై క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆధ్యాత్మిక సేవలు అందించే కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. చర్చ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పులివర్తి నాని కార్యక్రమానికి విచ్చేసి తమకు ప్రోత్సాహం అందించడం ఆనందంగా ఉందని, చర్చ్ నిర్మాణానికి సహకారం అందిస్తానని ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, చర్చ్ ఫాదర్లు, లూకస్ లూథరన్ చర్చ్ కమిటీ సభ్యులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయండి

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్




రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన 11,639 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని డివైఎఫ్ పట్టణ కన్వీనర్ కళత్తూరు రవి డిమాండ్ చేశారు. స్థానిక వంగవీటి సర్కిల్ వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. రవి మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో టిడిపి కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. గతంలో 19,999 ఖాళీలు ఉన్నాయని అసెంబ్లీలో హోంశాఖమంత్రి అనిత ప్రకటించారని గుర్తుచేశారు. నేడు కేవలం 2,500 పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్ధపడడం సిగ్గుచేటన్నారు. కనీసం పది వేల పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మద్దతు తెలిపారు. గురవయ్య, కౌశిక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పమూజుల దశరథరామయ్యకు గూడూరు సీపీఐ నేతల నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరులో ఉమ్మడి నెల్లూరు జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి కామ్రేడ్ పమూజుల దశరథరామయ్య సంతాప సభ జరిగింది. గూడూరు నియోజకవర్గ సీపీఐ నాయకులు సీవీఆర్. కుమార్, జే. శశి కుమార్, సునీల్ యాదాల, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, యువజన సంఘం నాయకులు చీపినేటి అన్వేష్, వెంకటేష్ హాజరయ్యారు. కామ్రేడ్ పమూజుల దశరథరామయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 06 ఆగష్టు 2026

# హోరెత్తిస్తున్న ఆటోల మ్యూజిక్ హారన్ లు, టిప్పర్ లారీలు, బస్సుల హెయిర్ హారన్ మోతలు

- ఆటోల, లారీల రాత్రిపూట ప్రమాదాలకు గురి చేస్తున్న ఎక్స్ట్రా ఎల్ఈడి లైట్లు..
- శబ్ద కాలుష్యంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.
- పట్టించుకోని అధికార యంత్రాంగం అంటూ ప్రజల ఆవేదన.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు నగరంలో రోజురోజుకూ శబ్ద కాలుష్యం పెరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ముఖ్యంగా కొన్ని మోటార్ సైకిళ్లకు నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన మార్పిడి సైలెన్సర్లు, అధిక శబ్దంతో వినిపించే బస్సులు, లారీలు, ఇతర వాహనాల హారన్లు నగరవాసులకు నిద్రలేని రాత్రులను, ప్రశాంతత లేని రోజులను మిగులుస్తున్నాయి. రహదారులపై ప్రయాణించే ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, రోగులు ఈ శబ్దాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల పరిసరాల్లో సైతం భారీ శబ్దంతో హారన్లు మోగించడం సాధారణంగా మారింది. కొందరు యువకులు తమ బైక్లకు ప్రత్యేక సైలెన్సర్లు అమర్చి, అధిక శబ్దం వచ్చేలా మార్పులు చేసి నగర వీధుల్లో తిరుగుతున్నారు. ఈ సైలెన్సర్ల నుంచి వెలువడే శబ్దం వందల మీటర్ల దూరం వరకు వినిపిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం అధిక శబ్దం వల్ల మానసిక ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, నిద్రలేమి, రక్తపోటు పెరగడం, గుండె సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దీర్ఘకాలం పాటు శబ్ద కాలుష్యానికి గురైన వ్యక్తుల్లో వినికిడి శక్తి క్రమంగా తగ్గే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు.



ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో అధిక శబ్దం కారణంగా విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటోందని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆసుపత్రుల వద్ద హారన్ మోతలతో రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం అనుమతికి మించి శబ్దం చేసే హారన్లు, మార్పిడి సైలెన్సర్లు వాడటం నిషేధమైనప్పటికీ నగరంలో అవి యథేచ్ఛగా వినియోగంలో ఉండడం గమనార్హం. అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదని ప్రజలు అంటున్నారు. నెల్లూరు నగరంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సైలెన్సర్లు, అధిక శబ్ద హారన్లు వినియోగించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రశాంత జీవనం దృష్ట్యా పోలీసులు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం -: డాక్టర్ ఉదయ్

**వాడపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ -- గర్భిణులు, బాలింతలకు అవగాహన**



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండలం పూడి రాయదొరువు పంచాయతీ పరిధిలోని వాడపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ ఉదయ్ ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శిశువుకు తల్లిపాలు సంపూర్ణ ఆహారమని, జననం నుంచి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువులో వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ప్రతి వారం ఏఎన్ఎంను సంప్రదించాలని, గ్రామాలకు వచ్చే ఆరోగ్య సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం వనజ, ఆశా వర్కర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ప్రధాని మునిరత్నమ్మ, వీరం సుజాత, చిన్నపొన్ను కవిత, నవపేట షర్మిల, శైల, కోటమ్మ, హేమలతతో పాటు గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ చిన్నారుల తల్లులు పాల్గొన్నారు

# అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలుబిబిడాక్టర్ హరీష్ మోహన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పరిసర ప్రాంత ప్రజలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని డాక్టర్ హరీష్ మోహన్ రెడ్డి తెలిపారు. రేణిగుంటలో అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ బ్రాహ్మణి ఫిజియోథెరపీ హాస్పిటల్ అందుబాటులోకి వచ్చింది. బుధవారం ఉదయం డాక్టర్



హరీష్ మోహన్ రెడ్డి కుమార్తె చేతుల మీదుగా హాస్పిటల్ ప్రాంగణాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ. నేటి ఆధునిక జీవన శైలిలో ఫిజియోథెరపీ చికిత్స అత్యంత కీలకమైనదిగా మారిందన్నారు. రేణిగుంట మండల పరిసర ప్రాంతాల ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన ఫిజియోథెరపీ సేవలను ఇక్కడే అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, పక్షవాతం, క్రీడా గాయాలు ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొని హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# చిల్లకూరు తాసిల్దార్ పై చర్యలు తీసుకోండి

## ఆర్డీవోను కోరిన నాను మునీంద్ర రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిల్లకూరు తాసిల్దార్ కార్యాలయంలో కడివేడు భూముల గురించి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా కార్యాలయ సిబ్బంది ఇవ్వకుండా పలుమార్లు తిప్పుకుంటున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గూడూరు ఆర్డీవో అరుణకుమారికి నాను మునిరెడ్డి వినతిపత్రం అందజేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నాను మునిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలో ఉన్న భూముల సమాచారం కావాలని తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా ఇవ్వడం లేదని పలుమార్లు తిప్పుకుంటున్నారని ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ మరియు కార్యాలయ సిబ్బందిపై అనే అవినీతి ఆరోపణలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం నిజాయితీగా పరిపాలన సాగిస్తుందని అధికారులు అవినీతిమయంగా పనిచేస్తున్నారని అధికారులు పనితీరుపై ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరారు.


# సీఎం చంద్రబాబును కలిసిన ఎన్ చిన్నబాబు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి లోని సీఎం నివాసంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ మురళీమోహన్ నాయుడు ( చిన్న బాబు ) బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల విస్తరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి కేవియన్ కుమార్ అన్నారు. మండలంలోని కే కె వి పురం ఉన్నత పాఠశాలను డీఇఓ బుధ వారం సందర్శించారు. ఈ సంద ర్భంగా పిల్లల హాజరు శాతాన్ని పరిశీ లించారు. మధ్యాహ్న భోజన మెనూను విషయం ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థు లకు విద్యా ప్రమాణాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు రూపొందించిన మిషన్ పదవ తరగతిని సద్వినియోగంగా చేసుకోవాలని అన్నారు. సెల్ ఫోన్ లో విద్యకు సంబంధించిన అంశాలను మాత్రమే చూడాలని సూచించారు. వీలైనంత వరకు సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మార్కేండయ నాయుడు, ఉపాధ్యాయులు నీరజ, కవిత, మూర్తి, గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నిరసన

**-కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి -ఐక్య పోరాటమే మార్గం- సీఐటీయూ, రైతు సంఘాల నాయకుల పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశ స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రాత్మక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా చేపట్టనున్న కార్మిక, రైతాంగ, ప్రజా ఆందోళనలను విజయవంతం చేయాలని సీఐటీయూ, రైతు సంఘాలు, పట్టు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ప్రజల జీవనోపాధి, కార్మిక హక్కులు, రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉద్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం హిందూపురంలోని పట్టుగుళ్ల మార్కెట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జెడ్పి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, జిల్లా కార్యదర్శి హరి, పట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి, వ్యవసాయ కార్మిక



సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, నిరుద్యోగ యువత, చిన్న వ్యాపారులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మరింత దెబ్బతింటున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించడం అత్యవసరమని అన్నారు. దేశంలోని కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. అమెరికాతో ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి. రైతులు పండించిన పంటలకు ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50 శాతం కలిపి గిట్టుబాటు మద్దతు ధర ప్రకటించాలి. కౌలు రైతులకు కూడా బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి సంవత్సరానికి తగినంత పనిదినాలు కల్పించడంతో పాటు రోజుకు రూ.60 0 కనీస వేతనం చెల్లించాలి. పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. విద్యుత్, ఆర్టీసీ, మున్సిపాలిటీలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు చేపట్టిన ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని నాయకులు కోరారు. ఆగస్టు 10వ తేదీ ఆదివారం ఇందిరా పార్క్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, పట్టు రైతు సంఘం ఉమ్మడి జిల్లా నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు రాజప్ప, నరసింహులు, రొద్దం ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మండలం కృష్ణపురం అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీడీపీఓ కృష్ణవేణి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయేషా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యం ఉంటారని బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి బిడ్డకు ముర్రుపాలు తాగించాలని అప్పుడే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు ఎలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్పు చేయించుకుని తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయితే బర్త్ సర్టిఫికెట్ సులభంగా పొందవచ్చునని తెలిపారు మహిళా సంరక్షణ కార్యదర్శి లీలాప్రియ మాట్లాడుతూ అంగన్వాడి సేవలు క్రమం తప్పకుండా పొంది పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి అని తెలిపారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోటినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొందరు ఇంటి వద్దనే కాన్పు పొందుతున్నారని ఇది తల్లి బిడ్డ క్షేమం కాదని ప్రభుత్వ ఆసుపత్రికి తప్పక వెళ్లి డెలివరీ చేసుకోవాలని తెలిపారు తల్లిపాలతోనే బిడ్డకు తల్లికి అనుబంధం ఏర్పడుతుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాల వల్ల ఎలాంటి అపోహలు వద్దని మూఢనమ్మకాలు వీడి తల్లిపాలు తప్పక ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగరత్నమ్మ మునీశ్వరి అంగన్వాడి హెల్పర్లు లక్ష్మి రూప ఆశ వర్కర్ లక్ష్మీ ప్రసన్న గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొని బ్యానర్లు ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ గ్రామంలో అవగాహన కల్పించారు.

# ప్రకృతి వ్యవ సాయ క్షేత్రాలను పరిశీలించిన సేవ్ సహ వ్యవస్థాపకులు జోచిం లౌర్దుస్వామి

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం బంధర్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న ఎన్. నాగభూషనమ్మ పొలాలను సందర్శించారు.. నాగభూషనమ్మ ఒక ఎకరం పొలంలోని ఏటీఎం మోడల్ పిఎండిఎస్ ఫీల్స్ విజిట్ చేసి పిఎండిఎస్ లోని పంటను పశుగ్రాసంగా వినియోగించుకునే విధానం పిఎండిఎస్ వల్ల కలిగే లాభాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది . ఏటీఎం మోడల్ లో ప్రతి నెల వారికి వచ్చే 10 నుండి 15 వేల ఆదాయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ



పద్ధతిలో ఉన్నటువంటి ఇన్పుట్స్ అయినా పిఎండిఎస్ ప్రీ మనసున్ డ్రై సోయింగ్ లో విత్తనాలను ఏ విధంగా పెల్లటైజషన్ చేసుకునే విధానం గురించి డెమో రూపం ప్రత్యక్షంగా చూపించి తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట వేనేజర్ ఏ. షణ్ముగాం తెలియచేయడం జరిగింది. నాగలమ్మ ప్రకృతి వనరుల కేంద్రమైన బి ఆర్ సి ని విజిట్ చేసి బి ఆర్ సి సెంటర్ ద్వారా ప్రకృతి వ్యవ సాయ ఇన్పుట్స్ రైతులకు ఏ విధంగా అందుబాటులో ఉంచుతున్నారు ఇప్పటివ రకు నాగలమ్మ బిఆర్సిలో రైతులు కొనుగోలు చేసిన ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ వివరాలు రిజిస్టర్స్ లో నమోదు చేసినవి కూడా విసిట్ చేసి వెరిఫై చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఎస్ ఎస్ జి మహిళ సంఘాలతో ముందుకు తీసుకెళ్లే ప్రక్రియను ఆ ఎస్ ఎస్ జి మహిళల సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న విధానం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎస్ ఎస్ జి మీటింగ్లలో ఏ విధంగా చేర్చిస్తున్నారు గ్రామములో ప్రకృతి వ్యవసాయం పై వివో లోచర్చించే చర్చల గురించి అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి తిరుపతి జిల్లా టెక్నికల్ ఇన్చార్జి రవిచంద్ర ప్రసాద్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మధు, శ్రీదేవి, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# గిరిజన పాఠశాలను సందర్శించిన జనసేన నాయకుడు మిథున్ శాలి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటమండలం లోని విమానాశ్రయం సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించేందుకు జనసేన నాయకుడు మిథున్ శాలి బుధవారం జనసేన సైనికులతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై సిబ్బంది కొరత, విద్యార్థులతో వంటశాల పనులు చేయిస్తున్నారనే ఆరోపణలపై వివరణ కోరారు. వంట మాస్టర్, వంట మాస్టర్ అసిస్టెంట్లు, క్లీనింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులపై అదనపు పనిభారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రహదారుల దుస్థితిపై కూడా ఆయన ఆరా తీశారు. ఖాళీగా ఉన్న వంట మాస్టర్, వంట మాస్టర్ అసిస్టెంట్లు, క్లీనింగ్ సిబ్బంది పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. అలాగే పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఇదే పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్య అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, భోజన నాణ్యతతో పాటు ఇతర సమస్యలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు జనసేన పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని మిథున్ శాలి హామీ ఇచ్చారు.

# జీరో ఐఎంఆర్ - జీరో ఎంఎంఆర్ లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలి

## -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధితిరుపతి,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో ఐఎంఆర్ - జీరో ఎంఎంఆర్ కార్యక్రమం కింద పైలెట్ ప్రోగ్రామ్ కోసం తిరుపతి జిల్లాలోని వెంకటగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ఈ ఏడాది వెంకటగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలో ఒక్క శిశు మరణం గానీ, ఒక్క మాతృ మరణం గానీ జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జీరో ఐఎంఆర్ -- జీరో ఎంఎంఆర్ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశాన్నిహొ మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. వెంకటగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతృ, శిశు ఆరోగ్య సంరక్షణకు చేపడుతున్న చర్యలు, హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, ప్రసవ సేవలు, శిశు ఆరోగ్య పర్యవేక్షణ తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో ఐఎంఆర్, జీరో ఎంఎంఆర్ లక్ష్యాన్ని కేవలం వైద్య, ఆరోగ్య శాఖకు మాత్రమే పరిమితం చేయకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రమాదకర గర్భధారణలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు.

ప్రజాభూమి



# అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ అంబికా

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త రైళ్ల మంజూరు, రైళ్ల నిలుపుదలలు, రైల్వే హాల్టులు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం తదితర అంశాలపై అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అదే విధంగా గుంతకల్లు బళ్లారి మధ్యలో మూడు మరియు నాలుగు వరుసల ట్రాక్ నిర్మాణానికి 3500 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న పలు రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ, అనంతపురము, కల్లూరు, గుత్తి, రాయలచెరువు రాయదుర్గం స్టేషన్ లలో పలు రైళ్ల నిలుపుదల, కొత్త రైలు సర్వీసుల ప్రారంభం, రైళ్ల సమయాల సవరణ, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. గత పది సంవత్సరాలుగా రోజు విడిచి రోజులో వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212) రైలును ప్రతిరోజూ నడపాలని కోరారు. మచిలీపట్నం--యశ్వంత్‌పూర్ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రైలును రోజువారీ సర్వీసుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉదయంవేళలో గుంతకల్లు--బెంగళూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కోరారు. విజయవాడ--బెంగళూరు, వందేభారత్ ఎక్స్ ప్రెస్ విశాఖపట్నం--బెంగళూరు వందే



భారత్ స్లీపర్ రైళ్లను అనంతపురం మీదుగా ప్రతిరోజూ నడపాలని ఆయా పార్లమెంట్ వర్గంలోని టీడీపీ ఎంపీలందరం ఎంపీ అంబికాతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించి, అక్టోబర్ నెల నుంచి విశాఖపట్నం--బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సుముఖత వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రైళ్లలో అధిక రద్దీ కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రైలు సేవలు అవసరమని, ఈ రైళ్ల ప్రారంభమైతే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు ఆంధ్రప్రదేశ్--కర్ణాటక రాష్ట్రాల మధ్య వ్యాపార, పారిశ్రామిక, విద్యా, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ప్రత్యేకంగా మంత్రికి ఎంపీ అంబికా వివరించారు. ఎంపీ సమర్పించిన వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షించి, సాధ్యమైన మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం

## -జిల్లా అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 70,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లాలో అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 68 దరఖాస్తులు రాగా అందులో 48 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగింది. రెండు దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తొలగించడం జరిగింది మిగిలిన 18 దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని పరిశ్రమల శాఖ జిఎం కలెక్టర్



కు తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో 20 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ 1,88,94,691 రూపాయలు కాగా ఇందులో విద్యుత్ శక్తి రాయితీ రెండు యూనిట్లకు 47,531 రూపాయలు. ఇందులో మొత్తం రూ .1.89,42,222 రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో భారీ మరియు అతి భారీ పరిశ్రమల స్థాపనకు వివిధ నిర్మాణ దశలలో ఉన్న సిల్వర్ స్పార్క్, సుగుణ స్పాంజ్ ప్రైవేట్ లిమిటెడ్, సరళ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పరిశ్రమలు త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వివిధ నూతన పరిశ్రమల నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరిగిందని వీటికి సంబంధించి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి గార్లదిన్నె మండలంలోని కణంపల్లె లో భూమి అడగడం జరిగిందని అందుకు సంబంధించి (డిపిఆర్) డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను త్వరగా తయారు చేసి తమకు పంపాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. విశ్వకర్మ స్కీమ్ కు అర్హులైనటువంటి దరఖాస్తుదారులకు శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. రుణాల మంజూరు లో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 70 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించి మరిన్ని నూతన పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, పరిశ్రమల శాఖ జిఎం, లీడ్ బ్యాంకు మేనేజర్, ఉద్యానవన శాఖ, డిఆర్డిఏ పిడి శైలజ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బెట్ట పరిస్థితుల్లో పొటాషియం నైట్రేట్ స్ప్రే చేయాలి

## -ఎల్లినో ప్రభావంపై రైతులకు శాస్త్రీయ సూచనలు--బీరేపల్లి, కిరికెర రైతు సేవా కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎల్ నినో ప్రభావంతో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. బుధవారం హిందూపురం రూరల్ మండలం బీరేపల్లి, కిరికెర రైతు సేవా కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.వి. భాస్కర్ రెడ్డి, శాస్త్రవేత్త ఎం. శ్రీనివాస చారి, శాస్త్రవేత్త డి. అనిత, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ పాల్గొని రైతులకు శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో డ్రైల్యాండ్ టెక్నాలజీలు, వర్షాభావ పరిస్థితుల్లో



పంటల సాగు నిర్వహణ, నీటి వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పంటల ఎంపిక వంటి అంశాలను రైతులకు వివరించారు. అనంతరం రైతుల మొక్కజొన్న పొలాలను పరిశీలించి పంట ఎదుగుదల, పోషకాల నిర్వహణ, చీడపీడల నివారణపై ప్రత్యక్షంగా సూచనలు అందించారు. పరిశీలనలో మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా కనిపించిందని, నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. చీడపీడల ఉధృతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన సమయంలో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ కాలంలో పండే, వర్షాభావాన్ని తట్టుకునే పంట రకాలను ఎంచుకోవాలని తెలిపారు. కొర్రలో గరుడా వంటి రకం సుమారు 60 రోజుల్లో కోతకు వచ్చి బెట్ట పరిస్థితులను తట్టుకుంటుందని వివరించారు. అలాగే వేరుశనగ సాగుకు అనుకూల పరిస్థితులు లేకపోతే ప్రత్యామ్నాయంగా సజ్జ, కొర్ర, ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేయడం లాభదాయకమని సూచించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగ పంట ఒత్తిడికి గురవుతోందని, పంటలో కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు ఒక శాతం పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 నీటిలో కరిగే ఎరువును లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి ఆకులపై పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ పోషక ద్రావణాల వాడకంతో మొక్కల ఎదుగుదల మెరుగుపడి, దిగుబడిపై ప్రతికూల ప్రభావం తగ్గే అవకాశముంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని శాస్త్రవేత్తల సూచనలను ఆసక్తిగా తెలుసుకున్నారు. రైతులు వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

## -ఉత్సవ కమిటీల సమన్వయ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


ప్రజాభూమి, హిందూపురం టౌన్

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంతో పాటు శాంతిభద్రతలు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి గణేష్ ఉత్సవ కమిటీ తప్పనిసరిగా పాటిస్తూ అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటేనే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచనల మేరకు బుధవారం హిందూపురం పట్టణంలోని గుడ్డం కళ్యాణ మండపంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా, హిందూపురం అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, వివిధ ప్రభుత్వ



శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారులు, అత్యవసర సేవల మార్గాలను ఆక్రమించరాదన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన, నిమజ్జన కార్యక్రమాలను నిర్ణీత సమయాల్లోనే నిర్వహించాలని, పోలీసు శాఖ సూచించిన మార్గాలు, సమయాలను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాటు చేసి షార్ట్‌సర్క్యూట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా పరికరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి మండపం వద్ద పరిశుభ్రత, పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించడం ప్రతి ఉత్సవ కమిటీ బాధ్యత అన్నారు. హిందూపురం అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ, ప్రతి ఉత్సవ కమిటీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌లు, అనుమతి లేని ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడడం లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ ఒక్క సంవత్సరం అధికారులు తమకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఈ సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో గుడ్డం కోనేరు అభివృద్ధి జరుగుతోందని, అధికారులు సమన్వయం చేసుకొని సకాలంలో పనులు పూర్తి అయ్యే విధంగా చూడడంతో పాటు ప్రత్యేక పైపు లైన్ వేసి కోనేరులో నీటిని వదలాలని మున్సిపల్ అధికారులకు కోరారు. ఈ సమావేశంలో సీఐలు అబ్దుల్ కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, ఎస్ఐ రాజేష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితుల సభ్యులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీఐటీ ఏపీ వైఆర్‌సీకి ఎస్‌డీజీఎస్ కళాశాల విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలోని ఎస్‌డీజీఎస్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మనోజ్ కుమార్, నిశాంత్, గౌతమ్‌లు విట్ ఏపీ అమరావతి విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న యూత్ రెడ్ క్రాస్ (వైఆర్‌సీ) కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అభినందన సభను నిర్వహించి విద్యార్థులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్‌డీజీఎస్ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించే ఎన్‌సీసీ కార్యక్రమాలకు ఎంపిక అవుతూ కళాశాలకు మంచి పేరు తీసుకొస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే క్యాంప్‌కు కూడా తమ కళాశాల నుంచి కనీసం ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య మాట్లాడుతూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. అనంతరం మనోజ్ కుమార్, నిశాంత్, గౌతమ్‌లు విట్ ఏపీ అమరావతిలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఎం.ఆర్.ఫణింద్ర, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి. రాజన్న, అధ్యాపక బృందం, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# మోతుకపల్లిలో టీడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని 21వ వార్డు మోతుకపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో రాష్ట్ర రోడ్డు మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక పాలనతో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ విజయాలను వివరిస్తూ ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చేరవేసి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ రామిరెడ్డి, ఆనంద్, రాజశేఖర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ మూర్తి, గంగాధర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కె.డి నగరపాలక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్ హుస్సేన్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





అనంతపురం నగరంలోనున్న ఎస్.కె.డి నగరపాలక ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్ హుస్సేన్ సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై విద్యార్థులతో డిఈఓ ముచ్చటించడం జరిగింది. పదవ తరగతి ఫలితాల్లో గత సంవత్సరం ఫలితాల కన్నా ఈ సంవత్సరం మెరుగుపరుచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి డిఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ



ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొట్నూరు 1, 2, 3, చౌడేశ్వరి కాలనీ లోని అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలలో భాగంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, శ్యామ్ పిల్లల, మ్యామ్ పిల్లల ఎత్తు , బరువులను పరిశీలించారు. ఫుడ్ స్టాక్ నిల్వలను, మెనూ, ప్రీ స్కూల్ నమోదు , హాజరును, పోషణ ట్రాకర్ నందు పిల్లల నమోదును పిల్లల హాజరను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోపల , చుట్టుపక్కల శుభ్రత, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించి తల్లుల సమావేశాలను నిర్వహించారు. నవ చేతన యాప్ లో వర్క్ పూర్తి చేయాలని తెలియజేశారు. జంక్ ఫుడ్ తినరాదని, కాయగూరలు, ఆకుకూరలు, పాలు, పండ్లు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. టీవీ, మొబైల్ వంటి స్క్రీన్ ను తక్కువ చూడాలని, పిల్లలను ప్రేమతో బాధ్యతతో పెంచాలని సూచించారు. తల్లుల సమావేశంలో తల్లిపాల ప్రాధాన్యత, ముర్రుపాల విశిష్టత తెలియజేస్తూ అనుబంధ ఆహారం గురించి వివరించారు. ముర్రుపాలను బిడ్డకు ఇవ్వడం వలన ఇమ్యూనిటీ పెరుగుతుందని, తల్లి బిడ్డల మధ్య అనుబంధం ఏర్పడుతుందని చెప్పారు. తల్లికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని, బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. ఖర్చు శ్రమలేని తల్లిపాల ప్రాధాన్యతను అందరూ తెలుసుకొని పిల్లలకు ఖచ్చితంగా పుట్టిన వెంటనే ముర్రుపాలు పాలు ఇవ్వాలని, ఆరు నెలలు కేవలం తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అనుబంధ ఆహారంతో పాటు కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి ,అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

## -7న స్పాట్ అడ్మిషన్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలుర జూనియర్ కళాశాల, మలుగూరులో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ , బైపీసీ గ్రూపుల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ దాదాపీర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు బుధవారం సంయుక్తంగా తెలిపారు. పదో తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ నెల 7వ తేదీ ఉదయం 9 గంటలకు కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు తప్పనిసరిగా టీసీ, స్టడీ సర్టిఫికేట్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో మలుగూరు గురుకుల కళాశాలలో హాజరు కావాలని తెలిపారు. పదో తరగతి మార్కుల ఆధారంగా మెరిట్ ప్రకారం సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్సీ విభాగంలో 12, ఎస్టీ లో 3, బీసీ లో 4, ఓసీ లో 2 ఖాళీ సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం మలుగూరు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్‌ను 94408 68619 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# ఉత్సవాలకు ముందే కోనేరు అభివృద్ధి పూర్తి చేయాలి

## -భక్తులకు అన్ని సౌకర్యాలు, పటిష్ట భద్రత కల్పించాలి
## -గుడ్డం కోనేరు పనుల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జనాలు సజావుగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పట్టణంలోని గుడ్డం కోనేరు అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిమజ్జనానికి ముందే పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బుధవారం పట్టణంలోని గుడ్డం కోనేరు వద్ద రూ.1.50 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహసీల్దార్ వెంకటేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోనేరు అభివృద్ధి పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, మిగిలిన పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, కోనేరు అభివృద్ధి కోసం చేపట్టిన పనులు, వాటి ప్రస్తుత స్థితి, పూర్తి చేయాల్సిన మిగిలిన పనులపై జాయింట్ కలెక్టర్‌కు సమగ్రంగా వివరించారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత కోనేరు మరింత అందంగా తీర్చిదిద్దబడటంతో పాటు నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు అనుకూలంగా మారుతుందని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన సమయంలో వేలాదిమంది భక్తులు కోనేరు వద్దకు తరలివచ్చే అవకాశమున్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. నిమజ్జన ఘాట్‌ల వద్ద తగిన లైటింగ్, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, బ్యారికేడ్లు, పార్కింగ్, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూనే నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో హిందూపురం అడిషనల్ ఎస్పీ మహేష్, పట్టణ సీఐలు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలనలో ఎక్కడుంది 'రామరాజ్యం'?

## బాధితుడు 'శ్రీ రామ చంద్రమూర్తి'




**లంచం ఇవ్వలేదని రైతు భూమిపై పడ్డారా?**
**సర్వే నంబర్లు మార్చి.. 'పంచాయతీ' ఖాతాలో రాసే కుట్ర!**
**కలెక్టర్ ఆదేశాలకూ కేరాఫ్ అడ్రస్ లేదా?**
**మచిలీపట్నంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ సిబ్బంది దందాలు!**
**కబ్జా కోరల్లో రైతు ఆవేదన: "మా ప్రాణాలకు ముప్పు వస్తే అధికారులదే బాధ్యత!"**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
తరతరాలుగా చెమటోడ్చి సాగు చేసుకుంటున్న సొంత భూమిని, అధికారుల అండతో అక్రమార్కులు కబ్జా చేసేందుకు తెగబడుతున్నారు. బంటుమిల్లి మండలం, ముంజులూరు గ్రామానికి చెందిన రైతు శ్రీ రామ చంద్రమూర్తికి చెందిన సొంత భూమిని అక్రమంగా పంచాయతీ భూమిగా చిత్రీకరించేందుకు స్థానిక అధికారులు బరితెగించడం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.లంచం అడిగారు.. ఇవ్వలేదని కక్ష కట్టారు!బాధితుడు శ్రీ రామ చంద్ర మూర్తి తన భూమి (సర్వే నంబర్ 90/10)కి రెగ్యుల ర్‌గా శిస్తు చెల్లిస్తూ, బ్యాంకు రుణం పొంది సాగు చేసుకుంటున్నారు. అయితే, ఎంఆర్‌వో, మండల సర్వేయర్, గ్రామ సర్వే యర్, పంచాయతీ సిబ్బందితో పాటు కొందరు పోలీసు అధికారులు కుమ్మక్కై ఈ భూమిని సర్వే నంబ ర్ 90/8 కింద చూపించి, అక్రమంగా పంచాయతీ స్థలంగా మార్చేందుకు సర్వే చేసి సిమెంట్ దిమ్మె లు పాతారు. అడిగినంత లంచం ఇవ్వకపోవడమే ఈ వేధింపులకు కారణ మని బాధితుడు కన్నీరు మున్నీరవుతున్నాడు.కలెక్టర్ ఆదేశాలూ ఖాతరు చేయరా?బాధితుడు కలెక్టర్ ను ఆశ్రయించగా, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చారు. కానీ, స్థానిక అధికారు లు కలెక్టర్ ఉత్తర్వులను సైతం బుట్టదాఖలు చేస్తూ వేధింపులు రెట్టింపు చేశారు. స్థానిక నాయకులు రౌడీలతో వచ్చి ప్రాణహాని హెచ్చరికలు చేస్తుంటే, న్యాయం చేయాల్సిన పోలీసు అధికారులు మాత్రం రైతుపై, ఆయన కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరింపులకు దిగడం కలకలం రేపుతోంది.ఒక రైతు తన సొంత భూమి కోసం, ప్రాణ రక్షణ కోసం కలెక్టరేట్ మెట్లు దిగాల్సి రావడం పరిపాలనా వ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తక్షణమే కల్పించుకుని, ఈ కబ్జా కోరల నుండి రైతు శ్రీ రామ చంద్రమూర్తి భూమికి రక్షణ కల్పించి, లంచగొండి అధికారులపై, బెదిరింపులకు దిగుతున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేస్తున్నాడు.

> "మా కుటుంబానికి ఏ అపాయం జరిగినా రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది, సంబంధిత స్థానిక నాయకులే బాధ్యులు!"
> — శ్రీ రామ చంద్రమూర్తి (బాధిత రైతు)

## అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

భోగిరెడ్డిపల్లి (ప్రజాభూమి):
ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే "తల్లిపాల వారోత్సవాల" సందర్భంగా భోగిరెడ్డిపల్లి, తాళ్లపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చిన్నపురం సెక్టార్ సూపర్ వైజర్ బి. కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు మరియు తల్లులకు ముర్రుపాలు పటించడం, తల్లిపాల ప్రాముఖ్యత,






పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ S. రాంబాబు, ANM ఉషారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక తల్లులు, గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అతి తక్కువ ఫీజుతో జర్నలిజం డిప్లొమా కోర్సు

### సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో దరఖాస్తుల ఆహ్వానం

ప్రజభూమి ప్రతినిధి, విజయవాడ:



అతి తక్కువ ఫీజుతో జర్నలిజంలో డిప్లొమా కోర్సు చేసే అవకాశాన్ని సి.ఆర్. మీడియా అకాడమీ కల్పిస్తున్నట్లు అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ తెలిపారు. ఈ కోర్సు ప్రధానంగా వర్కింగ్ జర్నలిస్టుల కోసం రూపొందించినప్పటికీ, జర్నలిజంపై ఆసక్తి ఉన్న డిగ్రీ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. జర్నలిజంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంతో ఈ కోర్సును రూపొందించామని, ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్స్ మాజీ ప్రొఫెసర్, ప్రస్తుతం ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. డి.వి.ఆర్. మూర్తి ఆధ్వర్యంలోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఈ కోర్సు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం విభాగం మాజీ హెచ్‌వోడీ ప్రొ. పి. బాబీ వర్ధన్ కోర్సు డైరెక్టర్‌గా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి ప్రొ. కె. జోతిర్మయి యూనివర్సిటీ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.ఆరు నెలల కాలవ్యవధి గల ఈ కోర్సులో రిటైర్డ్ అధ్యాపకులు, సీనియర్ జర్నలిస్టులు బోధిస్తారని తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు ఆన్‌లైన్ (కరస్పాండెన్స్) విధానంలో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కోర్సు ముగింపు సందర్భంగా అసైన్‌మెంట్లు, పరీక్షల ఆధారంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫలితాలు ప్రకటించి, ఉత్తీర్ణులకు డిప్లొమా సర్టిఫికెట్లు జారీ చేస్తుందని వివరించారు.వర్కింగ్ జర్నలిస్టులు ఇంటర్మీడియట్ సర్టిఫికెట్‌తో పాటు అక్రిడిటేషన్ కార్డు లేదా ఐడీ కార్డు లేదా సర్వీస్ సర్టిఫికెట్ ప్రతులను జతచేసి రూ.2,000 డిమాండ్ డ్రాఫ్ట్‌తో దరఖాస్తు పంపాలని సూచించారు. ఇతర అభ్యర్థులు డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు రూ.2,500 డిమాండ్ డ్రాఫ్ట్ జతచేయాలని తెలిపారు.దరఖాస్తుల చివరి తేదీ ఆగస్టు 20 కాగా, సెప్టెంబర్ మొదటి వారంలో తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారమ్, ఇతర వివరాలు గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా పొందవచ్చని తెలిపా రు. దరఖాస్తులను సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ, 40-6/4-8, 4వ అంతస్తు, రెవెన్యూ కాలనీ, మొగల్రాజపురం, విజయవాడ – 520010 చిరునామాకు పంపాలని సూచించారు.

# పిల్లల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమిష్టి బాధ్యతతో పనిచేయాలి

**లోటుపాట్లను సరిదిద్ది చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లాగా కృష్ణాను తీర్చిదిద్దాలి**
**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు, చల్లా మధుసూధన రావు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
పిల్లల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, పోషకా హారం, భద్రత, సంక్షేమానికి సంబం ధించిన ప్రతి అంశాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు తమ ఉమ్మడి బాధ్యతగా భావించి సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు, చల్లా మధుసూధన రావు అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి. గాంధీ బాబు, చల్ల మధుసూదన్ రావు, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, శిశు సంరక్షణ, బాల కార్మిక నిర్మూలన, జువెనైల్ జస్టిస్ చట్టం అమలు తీరుపై వారు ఐసీడీఎస్, విద్య, వైద్యం, కార్మిక, గ్రామీణ నీటి సరఫరా, పోలీసు, రవాణా, బీసీ, ఎస్సీ సంక్షేమ, సంక్షేమ వసతి గృహాలు, గ్రామ/వార్డు సచివాలయాలు, స్వ చ్ఛంద సంస్థలు తదితర శాఖల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా వి. గాంధీ బాబు మాట్లాడుతూ.., పిల్లల హక్కుల పరిరక్షణకు చట్టాలు పటిష్ఠంగా ఉన్నప్పటికీ వాటి అమలులో ఉన్న లోటుపాట్లను అన్ని శాఖల సమన్వయంతో అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బాలల సంరక్షణ సంస్థలను పరిశీలించిన అనంతరం ఈ సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. సమీక్ష ఉద్దేశం తప్పులను ఎత్తిచూపడం కాదని, లోపాలను గుర్తించి సరిదిద్ది జిల్లాను మరింత చైల్డ్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దడమేనని చెప్పారు. పిల్లల హక్కులు ఇంటి నుంచే ప్రారంభమవుతాయని, తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతూ వారి భావాలను అర్థం చేసుకోవాలని సూచించారు. పిల్లలను ఇతరులతో పోల్చడం, మార్కుల కోసం ఒత్తిడి చేయడం, అవమానించడం వంటి చర్యలు వారి మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంటూ, "ఓటమి గెలుపుకు నాంది" అనే భావనను ప్రతి కుటుంబం, ప్రతి పాఠశాలలో అలవర్చాలని సూచించారు.ఐసీడీఎస్ శాఖ సమర్పించిన వివరాల ను సమీక్షించిన కమిషన్ సభ్యులు జిల్లాలో మొత్తం 1,707 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచే స్తున్నాయని, వాటిలో 1,596 ప్రధాన కేంద్రాలు, 111 మినీ అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని తెలుసుకున్నారు. గ్రోత్ మానిటరింగ్, పోషకాహార కార్యక్రమాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మౌలిక వసతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తీవ్ర పోషకాహార లోపం (SAM)తో బాధపడుతున్న చిన్నారులను వెంటనే న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్లకు (NRC) తరలించాలని, తల్లిదండ్రులకు విస్తృతంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లల జీవించే హక్కు, ఆరోగ్యంగా ఎదిగే హక్కును పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని కమిషన్ సహించదని స్పష్టం చేశారు.

చల్లా మధుసూధన రావు మాట్లాడుతూ.., పిల్లల సంక్షేమం ఒక్క మహిళా, శిశు సంక్షేమ శాఖ లేదా ఐసీడీఎస్ బాధ్యత మాత్రమే కాదని, విద్య, వైద్యం, పోలీసు, కార్మిక, రవాణా, రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయాలు సహా ప్రతి శాఖ సమాన బాధ్యతతో పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురైనా, ఆహార విషబాధ జరిగినా, వైద్యం అందకపోయినా, మత్తు పదార్థాలకు బానిసైనా, అపహరణకు గురైనా అది ఒక్క శాఖ బాధ్యత కాదని, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం బాధ్యతగా భావించాలని సూచించారు. పిల్లలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారని, అలాంటి చిన్నారుల హక్కులను పరిరక్షించడంలో అధికారులు సేవాభావంతో పనిచేయాలని కోరారు.



సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న ఆహార మెనూ, పోషకాహారం, ఆర్‌వో ప్లాంట్లు, తాగునీటి సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించి ప్రభుత్వం అమలు చేస్తున్న తాజా మెనూను తప్పనిసరిగా పాటించాలని, పాత వివరాలతో నివేదికలు సమర్పించవద్దని సూచిం చారు. పనిచేయని ఆర్‌వో ప్లాంట్లను వెంటనే మరమ్మతు చేసి పిల్లలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషన్ నిధుల ఖర్చును కాకుండా పిల్లలకు అందాల్సిన విద్య, ఆరోగ్యం, పోషకా హారం, భద్రత, సంక్షేమ సేవలు సక్రమంగా అందుతు న్నాయా లేదా అన్న అంశాలనే ప్రధానంగా సమీక్షిస్తుందని స్పష్టం చేశారు.

జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ.., బాలల హక్కుల పరిరక్షణ అనేది అన్ని ప్రభుత్వ శాఖల ఉమ్మడి బాధ్యత అని అన్నారు. కమిషన్ సభ్యులు జిల్లాలో పర్యటించి చేసిన పరిశీలనలు, సూచనలను అధికారులు సానుకూల దృక్పథంతో స్వీకరించి వాటిని కార్యాచరణగా మార్చాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య, భద్రత, పోషకాహారం, రక్షణ వంటి అంశాలు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తీసుకునే ప్రతి చర్య దేశాభివృద్ధికి పెట్టుబడిగా భావించాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు కమిషన్ నిర్వహించే సమీక్షల్లో సూచించిన అంశాలపై సంబంధిత శాఖలు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సిద్ధం చేసి పురోగతిని తెలియజేయాలని, సమావేశ మినిట్స్‌ను అన్ని శాఖలకు పంపించి వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌ఓ కే శ్రీధర్ రెడ్డి, ఏఎస్పి వివి నాయుడు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సువార్త, ఐసిడిఎస్ పిడి ఐ విమల, డిఇఓ యువి సుబ్బారావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దయాకర్, బీసీ వెల్ఫేర్ అధికారి జి రమేష్, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్ బాబు తదితర శాఖల అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిడిపివోలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన 2027 సన్నాహకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి

**జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్ ప్రామాణిక పత్రం: కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
జనగణన–2027 సన్నాహక కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేసి, క్షేత్రస్థాయిలో నాణ్యమైన సమాచార సేకరణ ద్వారా ఖచ్చితమైన గణాంకాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్ జిల్లా అభివృద్ధి ప్రణాళికలకు అత్యంత ప్రామాణిక ఆధార పత్రంగా ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.స్థానిక కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్ నమోదుపై స్టాటిస్టికల్ అధికారులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యశాలలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాలు, పట్టణాల్లోని ప్రతి ప్రాంతం, ప్రతి రంగానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని, ప్రతి వివరాన్ని క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే నమోదు చేయాలని ఆదేశించారు.జనగణన–2027కు సంబంధించి మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి విడతల వారీగా సమగ్ర శిక్షణ ఇవ్వాలని, అవసరమైన ఫారాలు, మార్గదర్శకాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. శిక్షణతో పాటు నిరంతర పర్యవేక్షణ, ఫాలోఅప్, ధృవీకరణ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని సంబంధిత శాఖల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించి విశ్వసనీయ గణాంకాలు సిద్ధం చేయాలని, అన్ని శాఖల సమన్వయంతో జనగణన ప్రక్రియను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి జిల్లా జనాభా లెక్కల హ్యాండ్‌బుక్‌ను అత్యంత ప్రామాణిక పత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ స్టాటిస్టికల్ అధికారి మేక స్వాతి మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించారు.




## ప్రేమ పేరుతో కిడ్నప్ ఆ పై దాడి

**తీవ్ర గాయాలతో వైద్యం పొందుతున్న యువతిని పరామర్శించిన దోవా గోవర్ధన్**

ప్రజా భూమి ప్రతినిధి / అవనిగడ్డ
అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి స్టేషన్ పరిదిలో ఓ యువతిని ప్రేమ పేరుతో నమ్మించి నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్ళి తీవ్రంగా దాడి చేసిన బాదిత మహిళను కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో దళిత మహిళలపై తరుచూ దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు.మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలో పోలీసులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదని అన్నారు.పోలీసుల చర్యలు తీవ్ర జాప్యం కావడంతో బాదితులపై కేసుల రాజీ పడమని ముద్దాయి తాలూకా వారు ఒత్తిడి తేవడం జరుగుతుందన్నారు.గత రెండు రోజుల క్రితం అవనిగడ్డ కొత్తపేట గ్రామానికి చెందిన ఒక యువతిని, అవనిగడ్డ బిసి హాస్టల్ కాలనీ వైపు నివాసం ఉండే కొక్కిలిగడ్డ సందీప్ అనే యువకుడు ప్రేమ పేరుతో వెంటపడుతూ తాను చెప్పినట్టు చేయకపోతే చంపేస్తానని బెదిరించి ఆ మహిళను చల్లపల్లి నుంచి అవనిగడ్డ వెళ్తుండగా దారి మధ్యలో బస్సు దిగమని కత్తెనపాలెం దగ్గర బస్సు దించి బైక్ మీద తీసుకుని నాగాయ తిప్ప రోడ్డులో అరటి తోటలోకి తీసుకెళ్లి తాము చెప్పిన మాట వినకపోతే చంపేస్తానని బెదిరించి తీవ్రంగా దాడి చేయడం జరిగిందని ఆమె భయపడి పోయి తన కాళ్ళ మీద పడి ప్రాధేయపడగా దాడి చేసిన తర్వాత ఆమెను వదిలి వేశాడు ఈ విషయంలో రెండు రోజులు గడుస్తున్నా పోలీసు వారు కేసు నమోదు చేయకపోవడంతో యువతి వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని గోవర్ధన్ అన్నారు.
ఇప్పటికైనా పోలీసు వారు ఈ కేసులో తగిన చర్యలు తీసుకోని పక్షంలో కృష్ణాజిల్లా మాల మహానాడు తరపున ఆందోళన బాట పడతామని తెలిపారు.





## ఉత్సాహంగా అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు

**హాకీ, అథ్లెటిక్స్ పోటీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఎన్‌టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్–2026 పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. బుధవారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంబీపీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన హాకీ, అథ్లెటిక్స్ పోటీలతో పాటు జిల్లా జట్టు ఎంపిక పోటీలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరిశీలించారు.ఈ సందర్భంగా క్రీడాకారులతో ముచ్చటించిన కలెక్టర్ పోటీల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయిలో ఎన్‌టీఆర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.
పోటీల నిర్వహణ, క్రీడాకారులకు కల్పించిన సౌకర్యాలు, మైదాన ఏర్పాట్లపై డీఎస్ఏ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, పోటీలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.
జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడమే పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో జూలై 15 నుంచి ఆగస్టు 26 వరకు అమరావతి ఛాంపియన్‌షిప్–2026 పోటీలు జరుగుతున్నాయి. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, యోగా తదితర 12 క్రీడాంశాల్లో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, డీఎస్‌డీవో కె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## తొలిరోజు ప్రశాంతంగా ఏపీ టెట్ పరీక్షలు

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**


ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించిన ఏపీ టెట్ (జూన్–2026) ఆన్‌లైన్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడ అర్బన్ పరిధిలోని పీఎస్‌సీఎంఆర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు జరిగే అన్ని రోజులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఆగస్టు 16 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు శాఖ అధికారులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను కూడా నియమించినట్లు వెల్లడించారు.పరీక్ష అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ మాట్లాడుతూ తొలి రోజు ఉదయం సెషన్‌లో 833 మంది అభ్యర్థులకు గాను 765 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 255 మంది అభ్యర్థులకు గాను 236 మంది హాజరైనట్లు తెలిపారు. అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించేందుకు, సందేహాల నివృత్తి కోసం డీఈవో కార్యాలయంలో 93980 44628 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# మన జెండా మన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి

- బిజెపి మండల సమావేశంలో పార్టీ శ్రేణులకు పిలుపు.
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.
- కళాశాలల విద్యార్థులతో బిజేపీ శ్రేణులు ర్యాలీ.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన మండల బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేటి శ్రీకృష్ణ మాటాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు రాబోయే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, బిజెపి మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ప్రజల సమస్యలను బిజెపి వారధి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు కర్రి చిట్టిబాబు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలకు అందరూ సమాయుక్తం కావాలని కూటమి గెలుపుకు కృషి చేయాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అధ్యక్షతన కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పిలుపు మేరకు వికసిత్ భారత్ లక్ష్యం కోసం మాదక ద్రవ్య రహిత యువత ఉద్యమానికి మద్దతు తెలుపుతూ గాంధీ సెంటర్ నుండి ఎస్.వి కళాశాల విద్యార్థులతో కలిసి ద్రాక్షారామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తని దేశ నిర్మాణం కోసం యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, డ్రగ్స్ నుండి యువతను కాపాడాలనే లక్ష్యంతో 100 వారాలు 100 బలమైన అడుగుల కార్యక్రమాన్ని చేపెట్టనున్నారని దానికి మద్దతుగా యువత నిలబడాలని ఆకాక్షించా రు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజక వర్గ బి ఎల్ ఏ కన్వీనర్ సలాది శేఖర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెయ్యల రాంబాబు, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు రాయుడు వీరవేంకట సత్యనారాయణ, మండల ఓ.బి.సి. అధ్యక్షులు ఇంధన సత్యనారాయణ, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి, అయ్యప్ప, మహిళా మోర్చ అధ్యక్షురాలు బి.పద్మావతి బిజెపి నాయకులు అప్పన్న రాజశేఖర్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఐదు నెలల జీతాలు చెల్లించరా రోడ్డును పడ్డ ఆయాలు

## విద్యాశాఖ కార్యాలయం ముందు ఆయాలు బైఠాయింపు సిఐటియు నాయకులతో..

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని పాఠశాలల్లో అహర్నిశలు శ్రమిస్తున్న శానిటేషన్ సిబ్బంది, ఆయాలకు గత ఐదు నెలలుగా బకాయి పడ్డ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు మండల నాయకులు ప్రభుత్వానికీ, విద్యాశాఖ అధికారులకు ఖరాకండిగా తేల్చిచెప్పారు. బుధవారం మండలంలోని టేకులు బోరు మండల విద్యాశాఖ కార్యాలయం నందు సమావేశం జరిగింది అక్కడనుండి ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మండల విద్యాశాఖాధికారి కి తమ బహుళ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షురాలు పైదా దుర్గా, కన్వీనర్ సీత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెక్కాడితే గానీ డొక్కాడని నీరు



పేద కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణం. వేతనాలు అందక కుటుంబాలు గడవడం గగనమైపోతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆయాల జీవితాలు రోడ్డున పడ్డాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే..**

వెంటనే జీతాల చెల్లింపు గత ఐదు నెలలుగా నిలిపివేసిన బకాయి వేతనాలను తక్షణమే ఆయాల ఖాతాల్లో జమ చేయాలి. నేడు ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలకు అనుగుణంగా



ప్రతి ఆయాకు నెలకు 26,000 వేతనం చెల్లించాలి. పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందిపై జరుగుతున్న రాజకీయ వేధింపులను తక్షణమే అరికట్టాలి. వారికి సమాజంలో తగిన గుర్తింపు, విలువ కల్పించాలి.

పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఆయాలకు నాణ్యమైన స్కూలు యూనిఫాం అందించాలి. అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి తమ న్యాయమైన కోరికలను పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సుమారు 30 మంది యూనియన్ సభ్యులు పాల్గొని తమ నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు లలిత నాగమ్మ. కళావతి. చెల్లమ్మ. రజని. సరస్వతి. చిలకమ్మా జానకి నాగమ్మ లక్ష్మి. రవ్వ గాయత్రి. భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారుల అవస్థలు

## వారం పది రోజులైనా గ్యాస్ సిలిండర్ డెలివరీ లేదు.

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

వి.ఆర్.పురం మండలంలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో తీవ్ర జాప్యం నెలకొనడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం నుంచి పది రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ బుక్ చేసినప్పటికీ ఇప్పటివరకు డెలివరీ అందలేదని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ పూర్తిగా అయిపోవడంతో అనేక కుటుంబాలు వంట చేసుకోవడానికి ఇబ్బందులు పడుతుండగా, కొందరు కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీని సంప్రదించినప్పటికీ సిలిండర్ ఎప్పుడు వస్తుందనే విషయంపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతి రోజు సిలిండర్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు, సిలిండర్ ఇంటికి చేరకముందే డెలివరీ చేసినట్లు మొబైల్ ఫోన్లకు సందేశాలు వస్తున్నాయని, ఏజెన్సీ రికార్డుల్లో కూడా పంపిణీ పూర్తయినట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




సిలిండర్ అందకుండానే డెలివరీ చూపించడం వినియోగదారులను మోసం చేయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన లేదని పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం కుటుంబాలు వంట గ్యాస్‌పైనే ఆధారపడుతున్న నేపథ్యంలో సరఫరాలో జాప్యం ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటికైనా గ్యాస్ ఏజెన్సీ అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న సిలిండర్లను తక్షణమే వినియోగదారులకు అందజేయాలని, డెలివరీ వ్యవస్థలో పారదర్శకత పాటించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, సిలిండర్ అందించకుండానే డెలివరీ పూర్తయినట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలపై ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జూట్ మిల్లు కార్మికుల నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలి

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలో శాశ్వతంగా మూతపడిన శ్రీ కృష్ణ జూట్ మిల్లు, కొత్తూరులోని కృష్ణ హెసియన్స్ మిల్లుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన సుమారు 4,000 మంది కార్మికుల సమస్యను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం లోక్‌సభలో రూల్ 377 కింద ప్రస్తావించారు. ఈఎస్ఐ చట్టం-1948లోని అటల్ బీమిత్




వ్యక్తి కళ్యాణ్ యోజన కింద అర్హులైన కార్మికులకు నిరుద్యోగ భృతిని తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏలూరు జూట్ మిల్లు 2022 మార్చి 3న మూతపడిన అనంతరం కార్మికులను కొత్తూరు యూనిట్‌కు బదిలీ చేశారని, ఆ యూనిట్ కూడా తర్వాత మూసివేయబడిందని ఎంపీ తెలిపారు. అనంతరం 2023 జూన్ 22న తుది పరిష్కార ఒప్పందం కుదరడంతో కార్మికులు నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. కొత్తూరు మిల్లుకు చెందిన సుమారు 200 మంది కార్మికులకు మాత్రమే ఇప్పటివరకు ఈ పథకం ప్రయోజనం అందగా, మిగిలిన దరఖాస్తులు ఈఎస్ఐ ప్రధాన కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఏలూరు కార్మికుల కేసును ప్రత్యేకంగా పరిగణించి, పరిష్కార ఒప్పందం తేదీని అర్హతకు ప్రామాణికంగా తీసుకుని, పెండింగ్ క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించి నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఈఎస్ఐ అధికారులను ఎంపీ కోరారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశాం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో ముంపు బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికక్కడ పగడ్బందీగా ఏర్పాట్లు చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించి, నిత్యవసర సరుకులు వరద బాధితులకు అందజేయడం జరిగిందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఏటపాక నాలుగు మండలాల్లో వరద ముంపు ప్రాంతాలను గుర్తించి వరద బాధితులకు మొదటి ప్రమాదకర హెచ్చరిక ప్రకటించిన వెంటనే పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, చింతూరు ఎస్పీ బి.హేమంత్ వివిధ మండలాల్లో అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు వరద ముంపు బాధితులను తరలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాలుగు మండలాల్లో 17 మంది సెక్టర్ ఆఫీసర్లను వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎక్కడికి అక్కడ వైర్లెస్ సెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద సహాయక కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు నిత్యవసర సరుకులు తరలించుటకు 22 బోట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో బోట్ల నుండి వరద బాధితులను తరలించేందుకు, అదేవిధంగా నిత్యవసర సరుకులు తరలించేందుకు ట్రాక్టర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు నాలుగు మండలాలకు 1664.403 మెట్రిక్ టన్నుల రైసు బాధితులకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు త్రాగునీరు, కరెంట్ సౌకర్యం, అదేవిధంగా 65 ప్రత్యేక వైద్య శిబిరాలు వరద బాధితుల కోసం నాలుగు మండలాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాలుగు మండలాల్లో పశువులు వరదల్లో కొట్టుకుపోకుండా ముందుగానే గుర్తించి పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ముంపు నాలుగు మండలాల్లో 10.828 కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులకు 11.801 కిలోల నిత్యవసర సరుకులు బాధితులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో వరద బాధితుల కోసం 15 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ఎక్కువగా ఉన్న ముంపు బాధితులకు ముందుగా 2.124 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ముంపు నాలుగు మండలాల్లో 149 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వచ్చిన వరదల్లో ముంపు బాధితులకు ఎక్కడికి ఎక్కడ సహాయక చర్యలు ఏర్పాటు చేసి వరద బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు బాధితులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. వరద బాధితులకు అంటువ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద




బాధితులకు సంబంధించిన నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా వరద తగ్గుముఖం పట్టడంతో వరద బాధితులు వారి వారి గ్రామాలకు అదేవిధంగా వారి వారి ఇండ్లకు వెళ్లి సురక్షితంగా ఉండేందుకు కరెంటు, త్రాగునీరు పునర్దరించడం జరిగిందని ఆయన తెలిపారు. ముంపు బాధితుల గ్రామాలలో ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వరద ముంపు గ్రామాలలో ఎక్కడికి అక్కడ పునరావాస కేంద్రాలు పారిశుధ్య కార్యక్రమాలు నిత్యవసర సరుకులు వరద బాధితులకు ఎప్పటికప్పుడు వరద హెచ్చరికలపై అవగాహన కల్పించిన వివిధ శాఖల అధికారులకు ప్రస్తుతం ఫ్లడ్ డ్యూటీలలో ఉన్న అధికారులకు సిబ్బందికి జిల్లా యంత్రాంగం తరపున, వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.

## తాళ్లపూడి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా భరత్ చంద్ర ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన మండల అధ్యక్షుడిగా దిగమర్తి బిక్కు మనవడు దూలం భరత్ చంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంఘ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయన పేరును ఆమోదించారు. ఈ సమావేశంలో కొండేపాటి సత్యనారాయణ, అలిజింగి అన్నవరం తదితర సంఘ సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుడిని అభినందించారు. దూలం భరత్ చంద్ర నాయకత్వంలో తాళ్లపూడి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరింత అభివృద్ధి చెందాలని, సంఘ సభ్యుల ఐక్యత, సంక్షేమం, వృత్తి అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు తుమ్మిడి వెంకట సుబ్బారావు, తుమ్మిడి వీరపండు తిరుమలరావు, మల్లెమొగ్గలు సత్యనారాయణ, పెంటపాటి గంగరాజు తదితరులు నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## తాళ్లపూడిలో కనకదుర్గ దేవికి ఘనంగా ఆషాఢం సారె సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండల కేంద్రంలోని శ్రీ నవదుర్గ సహిత కనకదుర్గ దేవి ఆలయంలో బుధవారం ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారికి ఘనంగా ఆషాఢం సారె సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి తరలివచ్చి పసుపు, కుంకుమ, చీరలతో పాటు వివిధ రకాల వంటకాలు, స్వీట్లు తీసుకొచ్చి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నివేదించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు బాలాజీ శర్మ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గ్రామదేవతలను ఇంటి ఆడపడుచుగా భావించి సారె సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారమని తెలిపారు. ఈ సంప్రదాయం గ్రామాల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఆలయ నిర్వాహకులు నీలి సూర్యనారాయణ, నీలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

## ప్రజా భూమి వార్తకు స్పందన.. వెంటనే మరమ్మతులు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులు





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఈ నెల 2వ తేదీ (ఆదివారం) "తోటపల్లి ఆర్ అండ్ బి రహదారి దుస్థితి" శీర్షికతో ప్రజా భూమి పత్రికలో ప్రచురితమైన వార్తకు ఆర్ అండ్ బి డీఈ బాబురావు వెంటనే స్పందించి, రహదారిపై ఏర్పడిన గుంతలను సిమెంట్ కాంక్రీట్ మిశ్రమం (విట్‌మిక్స్)తో పూడ్చివేసే మరమ్మతు పనులను చేపట్టించారు. దీంతో వర్షాకాలంలో ప్రయాణికులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొంత మేరకు తొలగనున్నాయి. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన ప్రజా భూమి పత్రిక యాజమాన్యానికి, వార్త ప్రచురితమైన వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టించిన ఆర్ అండ్ బి అధికారులకు తోటపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఇదే విధంగా తక్షణం స్పందించాలని వారు ఆకాంక్షించారు.

## సీబీఎస్ఈ సౌత్ జోన్ క్లస్టర్-7 వాలీబాల్ పోటీల్లో హీల్ విద్యార్థుల విజయం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల్‌లో ఉన్న ఎస్.ఆర్. విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జూలై 29 నుంచి ఆగస్టు 1 వరకు నిర్వహించిన సీబీఎస్ఈ సౌత్ జోన్ క్లస్టర్-7 వాలీబాల్ పోటీల్లో హీల్ విద్యార్థుల జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించిందని హీల్ ప్రిన్సిపాల్ ఎం. కవిత తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మొత్తం 80 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతగా నిలిచిన హీల్ జట్టు, నవంబర్ 1 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న సీబీఎస్ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. హరీష్, పీఈటీలు విజేతలైన విద్యార్థులను అభినందించారు. హీల్ పాఠశాలలో విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలు, ఇతర పోటీల్లోనూ ప్రతిభ చాటేలా ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎడపల్లి గ్రామంలో పరారీ ఉన్న వారిపై కేసును నమోదు చేసిన ఎక్సైస్ శాఖ అధికారులు.

ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి



డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిష నర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కె.వి. యన్.ప్రభు కుమార్ , డిపిఓ ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య ఆదేశాల ప్రకారం ఎన్ఫోర్స్మెంట్ సీఐ భోగేశ్వరరావు ఏలూరు, ఈ ఎస్ టి ఎఫ్ సిఐఆర్ సత్యవతి ,ఏలూరు, ఏలూరు స్టేషన్ మరియు చింతలపూడి సిఐ ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసి లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామంలో ఎక్సైజ్ నేర ములంకొరకు విస్తృత దాడులు నిర్వహించిగా ఈడ సూరిబాబు అను వ్యక్తి కి సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఉట ను ధ్వంసం చేసి అతని పై పరారి కేసు నమోదు చేసారు ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## విద్యార్థులను వేరొక చోటకు తరలింపు తగదు.

-గిరిపుత్రుల ఆవేదన.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం

తమ ఆమోదం లేకుండా తమ పిల్లలను బలవంతంగా వేరే పాఠశాలకు తరలించడాన్ని లంకపాకలకు చెందిన గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న లంకపాకల గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలలో చదువుతున్న 8, 9, 10వ తరగతి విద్యార్థులను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రుల పరోక్షంలో ప్రధానోపాధ్యాయుడు ఏకపక్షంగా విద్యార్థులకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు ఇచ్చి, విద్యార్థులను వ్యాన్లో ఎక్కించి దొరమామిడి మరియు వేరొక పాఠశాలకు తరలించడంపై తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విద్యార్థులకు ఇష్టం లేకపోయినా వేరే వేరే పాఠశాలలో జాయిన్ చేయడం తగదు అన్నారు. ఐటీడీఏ అధికారులు, పాఠశాల హెచ్ఎం కలసి విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకమైన చర్యలు చేపట్టడం మంచి పద్ధతి కాదని లంకపాకలలో తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోగుల రమేష్, కెచ్చల సుధాకర్, గోగుల చిన్నయ్య, గురుగుంట్ల చిన్నారెడ్డి, గోగుల పద్మ, చింతల శిరీష, కరకాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-పెదపాడు ఎస్సై ఆర్ శ్రీను.



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.

పెదపాడు మండలం వసంతవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఏలూరు జిల్లా పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్, శ్రీను అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై ఆర్ శ్రీను మాట్లాడుతూ మహిళలపై ఫోక్ షో చట్టం ప్రాముఖ్యత, శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల తక్షణ స్పందన, 112 అత్యవసర సేవలు, సైబర్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థినులతో పరస్పర చర్చ నిర్వహించి, వారు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చి, వ్యక్తిగత భద్రత, చట్టాలపై అవగాహన, అప్రమత్తత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను వెంటనే సంప్రదించాలని సూచించారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తానని గిరిజనుల వద్ద భారీ మొత్తంలో వసూళ్లు

- వసూళ్ల దందాలో ప్రభుత్వ ఉద్యోగులు.
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు.

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు



గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇప్పిస్తానని ఒక వ్యక్తి భారీ మొత్తంలో నగదు దండుకున్న వైనంపై బాధితులు వేలేరుపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు బాధితులు అందించిన ఫిర్యాదు మేరకు వేలేరుపాడు మండలం కటుకూరు పంచాయితీ టేకూరు గ్రామానికి చెందిన సుమారు 120 మంది 200 ఎకరాలను పోడు చేసుకుని 2015 సం" నుండి సాగు చేసుకుంటున్నారు. సదరు భూములకు హక్కు పత్రాలు ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన పూరెం రమేష్ అను వ్యక్తి ఒక్కొక్క వ్యక్తి నుండి రెండు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు లక్షలు రూపాయలు చెల్లించిన వారికి ప్యాకేజీ ద్వారా 40 లక్షల రూపాయలు ఇప్పిస్తానని నమ్మబలికినట్లు వాపోయారు. గ్రామంలో ఇతనికి కొందరు అనుచరులుగా పని చేశారని తెలిపారు. బాధితులు సాగుచేస్తున్న భూమికి 2020 సం. లో 15 మందికి ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేసినట్లు, మిగిలిన వారికి (సుమారు 100 మంటికి) ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు రావలసి వున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో పూరెం రమేష్ మిగత వారికి కూడ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు వచ్చాయని అవి తన దగ్గరే ఉన్నట్లు నమ్మించినట్లు తెలిపారు. రమేష్ మోసపూరిత మాటలకు మోసపోయామని తమకు న్యాయం చేసి, తమ సొమ్ములను ఇప్పించాలని ఫిర్యాదులో కోరారు. తమను మోసగించిన పూరెం రమేష్ కు నూప వెంకటేశ్వర్లు( సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ) ,పూరెం వెంకటేశ్వర్లు( జిసిసి సేల్స్ మాన్), నూప శ్రీనువాసరావు( ఇంజనీరింగ్ అసిస్టెంట్ ) పూరెం నవీన్ అనుచరులుగా సహకరించినట్లు ఫిర్యాదులో వివరించారు.

# పెళ్లిళ్లపై యువత పెంచుకుంటున్న నిరాశక్తత

- భారతదేశానికి పొంచి ఉన్న జనాభా తగ్గుదల ముప్పు
- నిబంధనలు కఠిన తరంచేసి, ప్రోత్సాహికాలు ప్రకటించాలి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

భారతదేశంలోని తెలుగు రాష్ట్రాలతో సహా, ఉత్తర దక్షిణ భారతదేశంలో యువత నేటి గూగుల్ యూట్యూబ్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, రీల్స్ ప్రభావంతో రోజురోజుకు బానిసలు అవుతున్న తరుణం లో నేటి యువత ఆడ మగ తేడా లేకుండా ఇరువురు కూడా వ్యక్తిగత స్వేచ్ఛకు అలవాటు పడిపోతున్నారు. ఎవరికి వారే చిన్న పెద్ద ఉద్యోగాలు చేసుకోవడంతో ఆదిపత్య పోరు నెలకొంది. ఫలితంగా పెళ్లిళ్ల పై నిరాశక్తిత పెంచుకుంటున్నారు. దీని ఫలితంగా యువతులకు, యువకులకు వయస్సు 35 దాటిన పెళ్లి చేసుకోవడానికి ముందుకు రావడం లేదు.దేశ వ్యాప్తంగా కొట్లాది మంది యువతీ, యువకులు పెళ్లిళ్లు కాక దీన స్థితిలో ఉన్నట్లు ప్రచారం.దీని ఫలితంగా దేశంలో జనాభా తగ్గుదల ముప్పు నెలకొంది. అన్ని రంగాల్లోనూ యువజనబా లేక ఇబ్బందులు ఎదుర్కొనవలసిన దుస్థితి నెలకొంది. ఇప్పటికే ముఖ్యంగా దేశ రక్షణ కోసం కావాల్సిన ఆర్మీ సైన్యం తగ్గుదల కనిపిస్తుందని ఆందోళన నెల కొన్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే దేశం అన్ని రంగాల్లోనూ నష్టపోయి అభివృద్ధి కూడా క్షీణ దశకు చేరుకుంటుందని నిపుణులు భావిస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు యువతరం తగ్గిపోయి జపాన్ మాదిరిగా వృద్ధుల సంఖ్య పెరిగిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నట్లు తెలిసింది.



నిబంధనలు కఠినతరం చేసి, ప్రోత్సాహికాలు ప్రకటించాలి

భారతదేశంలో యువత వివాహాలు చేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నిబంధనలను కఠిన తరం చేయాలని, అలాగే ప్రోత్సాహకాలు కూడా ప్రకటించాలని డిమాండ్ వినిపిస్తోంది. వయస్సు 21 సం.దాటిన యువతులు, 25 సం. దాటిన యువకులు విధిగా సైన్యంలో అయినా చేరాలి లేదంటే వివాహాలు చేసుకోవాలి అనే నిబంధన పెట్టాలని పలువురు సూచిస్తున్నారు. అలాగే ఈ వయసుల్లో వివాహాలు చేసుకున్న యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు రాయితీలు, రిజర్వేషన్లు కల్పించాలని సూచిస్తున్నారు. నగదు ప్రోత్సాహకాలు కూడా ప్రకటించాలని పలువురు సూచిస్తున్నారు. వినని వారికి అవసరం అయితే రేషన్ కార్డు, ఇతర ప్రభుత్వ రాయితీలు తొలగిస్తామని చెప్పాలని నిపునులు సూచిస్తున్నట్లు సమాచారం.ఈ విషయాలపై యుద్ధ ప్రాతిపదికన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసు కోవాలని లేదంటే రాబోయే కాలంలో దేశం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనేదుస్థితిఏర్పడినఆశ్చర్యపడనక్కర్లేదని పలువురు మేధావులు హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించాలి

## ఐటీడీఏ ఎదుట ప్రగతిశీల యువజన సంఘం ధర్నా.


ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం




ఏజెన్సీ మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని , అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కోట రామచంద్రపురం,ఐటిడిఏ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కమిటీ కన్వీనర్ తగరం బాబురావు డివిజన్ కమిటీ కార్యదర్శి గురుగట్ల ప్రసాద్ మాట్లాడుతూ వర్షాలు కురవడం వలన ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ పచ్చకామెర్లతో మన్యం ప్రజలు అతలాకుతలం అవుతున్నారని తెలిపారు. ఏజెన్సీ వాసులు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తే ఆసుపత్రి సిబ్బంది సకాలంలో స్పందించటం లేదని వాపోయారు. సకాలంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోగులు ఆసుపత్రికి వెళ్లిన వెంటనే అవసరమైన రక్త పరీక్షలు తక్షణమే నిర్వహించాలని కోరారు. రోగాన్ని నిర్ధారించి, సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో రోగులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై నిరసన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారికి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ కు, మలేరియా అధికారికు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం, జిల్లా కార్యదర్శి బన్నె వినోద్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కురసం లత, పి వై ఎల్ నాయకులు కట్టం నాగేశ్వరరావు, గర్శికూటి లక్ష్మీనారాయణ, కరకాల నడిపి రాజు, గురుగుంట్ల బాబురావు, నడపాల ముక్కా రెడ్డి, పూణే రాముడు, కట్టం శిరమరాజు , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు, జిల్లాలో 7 నియోజకవర్గాలకుగాను 4 నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, మరో 3 నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు భూసేకరణ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ . యువరాజ్ కి చెప్పారు. నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, వాటిల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుండి పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ . యువరాజ్ రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు, ఎంఎస్ఎంఈ పార్కులలో రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలను త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు.ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లాలో చేపట్టిన చర్యలు గురించి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ కి వివరించారు. ఏలూరు జిలాల్లో చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు తుది దశలో ఉందన్నారు. ఏలూరు పోలవరం, కైకలూరు లో పురోగతిలో ఉన్నాయని, దెందులూరు, నూజివీడు, ఉంగుటూరు నియోజకవర్గాలలో భూసేకరణ దశలో ఉన్నాయన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ శ్రీదేవి, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, జిల్లా పారిశ్రామిక మౌలిక సదుపాయాలకల్పన జోనల్ మేనేజర్ బాబ్జి, ప్రభృతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థినికి ప్రవేశం నిరాకరణ..

## తల్లిదండ్రుల ఆవేదన.

ప్రజాభూమి ప్రతినిధి-ద్వారకాతిరుమల




ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలోని ద్వారకాతిరుమల బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల ఆవరణలోకి అనుమతించలేదని ఆమె తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని పుట్టినరోజు సందర్భంగా కేక్ తీసుకుని పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు, కుమార్తెతో కలిసి కేక్ కట్ చేయడానికి అనుమతి కోరినట్లు తెలిపారు. అయితే పాఠశాల సిబ్బంది అందుకు అనుమతి ఇవ్వకుండా వారిని బయటకు పంపించారని ఆరోపించారు.అంతటితో ఆగకుండా విద్యార్థిని ని కూడా తిరిగి పాఠశాలలోకి అనుమతించకుండా, ఇంటికి తీసుకెళ్లాలని చెప్పడం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లుగా తల్లిదండ్రులు ఆరోపించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేదా స్పష్టమైన కారణం చెప్పకుండా చిన్నారి పట్ల ఈ విధంగా వ్యవహరించడం తమను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి పూర్తి వివరాలు తెలుసుకుని, విద్యార్థినికి న్యాయం చేయడంతో పాటు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నరసాపురం-విశాఖపట్నం రెగ్యులర్ ట్రైన్పునరుద్ధరణ చేయాలని కేంద్ర మంత్రికి వినతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు విద్య, వైద్య, వ్యాపార అవసరాలకు విశాఖపట్నంతో ప్రత్యక్ష రైలు అనుసంధానం ఎంతో అవసరం" అని నరసాపురం-విశాఖపట్నం రెగ్యులర్ ట్రైన్ పునరుద్ధరణ గచేయాలని కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు పలువురు బీజేపీ నేతలు వినతి పత్రం అందజేశారు. సమర్పించిన ప్రధాన డిమాండ్లు గోదావరి జిల్లాల ప్రజల సౌకర్యార్థం ఈ క్రింది డిమాండ్లను మంత్రి కి సమర్పించారు. ప్రత్యామ్నాయంగా సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ను భీమవరం టౌన్ మీదుగా డైవర్ట్ చేయాలి. దీనివల్ల లక్షలాది మంది ప్రయాణికులకు లాభం, రైల్వే రద్దీ కూడా తగ్గుతుంది.మూడవది ఏటా వేలాది మంది వెళ్లే కాశి-అయోధ్య యాత్రకు నరసాపురం నుండి డైరెక్ట్ ఎక్స్‌ప్రెస్‌లి నడపాలి. దీనితో పాటు మన నిమ్మ, కొబ్బరి, చేప, రొయ్యలను ఉత్తరాదికి నేరుగా పంపే అవకాశం ఉంటుంది. నాల్గవది లిగోదావరి జిల్లాల్లోని రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాలి.ఈ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తో పాటు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే బోర్డ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మరియు విజయవాడ డి ఆర్ ఎం కిలి కూడా పంపించినట్లు తెలిపారు.ఈ ప్రతినిధి బృందంలో పాల్గొన్నవారి లో సభ్యులు జక్కంపూడి లక్ష్మీనరసింహా నాగేంద్ర కుమార్, కొల్లికొండ ప్రసాద్, అడపాల శివ సురేంద్ర, అల్లూరి పద్మ, అవిన్.వున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో ఇటీవల మరణించిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అడవినెక్కలం గ్రామానికి చెందిన మేడవరపు సుమంత్, ఆగిరిపల్లికి చెందిన నైనపరపు రంగనాథ్, దేశబోయిన దానమ్మ, చొప్పర విజయలక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీ అభివృద్ధికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్. వేణు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు సంబంధించి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

గోదావరి పుష్కరాలు -2027 ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుండి జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్,గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ లతో కలిసి బుధవారం సంబంధిత శాఖల అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా స్నాన ఘాట్ల ఏర్పాట్లు, ఘాట్లలో మౌలిక సదుపాయాలు, ఆయా ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, రవాణా, భద్రత, తదితర ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమర్పించిన ప్రతిపాదనలపై సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సందర్భంగా జిల్లాలో 28 స్నాన ఘాట్ల ఏర్పాటుకు గుర్తించామన్నారు. పోలవరం లో 20, కుక్కునూరు లో 3, వేలేరుపాడులో 5 ఘాట్ల ఏర్పాటు, ఆయా ఘాట్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామన్నారు.